# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 229 (కాంప్లిమెంటరీ కాపీ) 8-5 - 2024 పేజీలు : 12

Digital Edition







# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 229 (కాంప్లిమెంటరీ కాపీ) 8-5 - 2024 పేజీలు : 14

Digital Edition




# ఏమిచ్చినవో చెప్పి వరంగల్‌కు రా..

- మోడీకి సీఎం రేవంత్ సవాల్
- ఎయిర్‌పోర్ట్, ఓఆర్ఆర్ ఏమైనరు..?
- కడియం కావ్యను లక్ష మెజారిటీతో గెలిపించాలి : హన్మకొండ, వరంగల్‌లో రోడ్‌షోలు

వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఏం అభివృద్ధి చేసినవో చెప్పినంకనే వరంగల్‌కు రావాలని ప్రధాని మోడీకి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. వరంగల్‌లో విమానాశ్రయాన్ని పునరుద్ధ రించలే.. అవుటర్ రింగ్ రోడ్డు నిర్మించలే.. కాజీపేటకు మంజూరైన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని లాతూర్‌కు తరలించి చివరకు కాజీపేట రైల్వే జంక్షన్‌ను రద్దు చేసే పరిస్థితికి తీసుకొచ్చిండు.. వీటిపై సమాధానం చెప్పినంకనే వరంగల్‌కు రావాలని అన్నారు. మంగళవారం సాయంత్రం హన్మకొండ చౌరస్తాలో హన్మకొండ డీసీసీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన రోడ్డుషోలో సీఎం ప్రసంగించారు. ప్రధాని మోడీ వరంగల్‌కు ఎన్ని కోట్ల నిధులిచ్చిండ్రో చెప్పాలన్నారు.



## భారీ వర్షం..
# నీళ్లపాలైన ధాన్యం

- ఈదురుగాలుల బీభత్సం
- పలుచోట్ల వడగండ్లు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం
- సిద్దిపేట జిల్లాలో పిడుగుపాటుకు రైతు మృతి
- హైదరాబాద్‌ను ముంచెత్తిన వాన

ఎండ, వడగాడ్పులతో మధ్యాహ్నం వరకు ఉక్కిరిబిక్కిరి చేయగా.. ఆ తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. మంగళవారం మధ్యాహ్నం నుంచి పలు జిల్లాల్లో ఈదురు గాలులు.. ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. అక్కడక్కడ వడగండ్లు, పిడుగులు పడ్డాయి.



# స్కూటీలు రాలే.. లూటీలు షురూ

- పాత పథకాలే అమలు చేస్తలే..
- ఒట్టు పెట్టుడు.. కేసీఆర్‌ను తిట్టుడే రేవంత్ పని
- బీజేపీ.. దోపిడీదారులు, పెట్టుబడిదారుల పార్టీ
- మత విద్వేషం, ప్రజల మధ్య చిచ్చు పెట్టడమే ఆ పార్టీ పని
- మోడీ మళ్లీ వస్తే పెట్రోల్, డీజిల్ ధరలు '400 పార్'
- తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వం కాపాడేది బీఆర్‌ఎస్సే.. : కామారెడ్డిలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

కామారెడ్డి:

'అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కేసీఆర్ కల్యాణలక్ష్మి కింద లక్ష రూపాయలు ఇస్తే దానికి అదనంగా తులం బంగారం ఇస్తామన్నారు. ఎవరికైనా తులం బంగారం వచ్చిందా..? చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు కొనిస్తమన్నారు. స్కూటీలు రాలే కానీ లూటీలు మొదలైయ్యాయి' అని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం రోడ్‌షో, సభ నిర్వహించారు.

# ఏమిచ్చినవో చెప్పి వరంగల్‌కు రా..

**మోడీకి సీఎం రేవంత్ సవాల్**

**ఎయిర్‌పోర్ట్, ఓఆర్ఆర్ ఏమైనరు..?**

**కడియం కావ్యను లక్ష మెజారిటీతో గెలిపించాలి : హన్మకొండ, వరంగల్‌లో రోడ్‌షోలు**

వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఏం అభివృద్ధి చేసినవో చెప్పినంకనే వరంగల్‌కు రావాలని ప్రధాని మోడీకి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. వరంగల్‌లో విమానాశ్రయాన్ని పునరుద్ధ రించలే.. అవుటర్ రింగ్ రోడ్డు నిర్మించలే.. కాజీపేటకు మంజూరైన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని లాతూర్‌కు తరలించి చివరకు కాజీపేట రైల్వే జంక్షన్‌ను రద్దు చేసే పరిస్థితికి తీసుకొచ్చిండు.. వీటిపై సమాధానం చెప్పినంకనే వరంగల్‌కు రావాలని అన్నారు. మంగళవారం సాయంత్రం హన్మకొండ చౌరస్తాలో హన్మకొండ డీసీసీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన రోడ్డుషోలో సీఎం ప్రసంగించారు. ప్రధాని మోడీ వరంగల్‌కు ఎన్ని కోట్ల నిధులిచ్చిండ్రో చెప్పాలన్నారు. వేయిస్తంభాల గుడికి ఏం గుర్తింపు ఇచ్చిండ్రు ? ఏం ఇవ్వకుండా బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి ? అని ప్రశ్నించారు. బిడ్డకు బెయిల్ ఇప్పించుకునేందుకు కార్యకర్తలను ఫణంగా పెట్టి బీజేపీతో కేసీఆర్ చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ నుంచి ఒక నేతను బయటకు పంపి ఆ నేతకే బీజేపీ టికెట్ ఇచ్చి పోటీ చేయిస్తుందన్నారు. డిసెంబర్‌లో కేసీఆర్‌ను ప్రజలు బండకేసి కొట్టినా ఆయనలో మార్పు రాలేదన్నారు. కారు షెడ్డుకు పోయిందని, దీంతో కేసీఆర్ బస్సులో బయల్దేరిండన్నారు. వరంగల్ నగరాన్ని రెండో రాజధానిలా అభివృద్ధి చేస్తామన్నారు.



వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అంచనాలను రివైస్ చేసి పంపించాలని సీఎం రేవంత్‌రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మామునూరు ఎయిర్‌పోర్ట్‌ను పునరుద్ధరిస్తామన్నారు. ప్రధాని మోడీ పరిశ్రమలన్నీ గుజరాత్‌కు తరలించుకుపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు విభజన చట్టంలో ఇచ్చిన హామీలను 10 ఏండ్లలో నెరవేర్చలేదని, మాజీ సీఎం కేసీఆర్ కూడా అడగలేదని ఆరోపించారు. అందుకే ఈ ఎన్నికలు తెలంగాణ, గుజరాత్ మధ్య జరుగుతున్న ఎన్నికలని అభివర్ణించారు. మొన్న డిసెంబర్‌లో జరిగిన ఎన్నికలు సెమీఫైనల్ మ్యాచ్ అయితే, పార్లమెంటు ఎన్నికలు ఫైనల్ మ్యాచ్ అన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో గుజరాత్‌ను డకౌట్ చేయాలన్నారు. ఢిల్లీ సుల్తానులను ఎదిరించిన గడ్డ కాకతీయ గడ్డ.. ఇప్పుడు ఒకపక్క మోడీ.. అమిత్ షా, మరోపక్క రాహుల్.. రేవంత్‌రెడ్డి మధ్య పోరాటం జరుగుతోందన్నారు. ఈ పోరాటంలో కాకతీయుల వారసులైన మీరు నా పక్క వుండి గుజరాత్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. తులసివనంలో గంజాయి మొక్కలా ఒక పక్క ఎర్రబెల్లి, మరోపక్క 'అరూరి' అనకొండ వున్నారని, భూమి కనిపిస్తే అనకొండలా మింగుడేనని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ వేర్వేరు కాదని, రెండూ కలిసి దొంగ దెబ్బతీయడానికి కుట్ర పన్నుతున్నాయని అన్నారు.

# స్కూటీలు రాలే.. లూటీలు షురూ

- పాత పథకాలే అమలు చేస్తలే..
- ఒట్టు పెట్టుడు.. కేసీఆర్‌ను తిట్టుడే రేవంత్ పని
- బీజేపీ.. దోపిడీదారులు, పెట్టుబడిదారుల పార్టీ
- మత విద్వేషం, ప్రజల మధ్య చిచ్చు పెట్టడమే ఆ పార్టీ పని
- మోడీ మళ్లీ వస్తే పెట్రోల్, డీజిల్ ధరలు '400 పార్'
- తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వం కాపాడేది బీఆర్ఎస్సే.. : కామారెడ్డిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

**కామారెడ్డి:**

'అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కేసీఆర్ కల్యాణలక్ష్మి కింద లక్ష రూపాయలు ఇస్తే దానికి అదనంగా తులం బంగారం ఇస్తామన్నారు. ఎవరికైనా తులం బంగారం వచ్చిందా..? చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు కొనిస్తమన్నారు. స్కూటీలు రాలే కానీ లూటీలు మొదలైయ్యాయి' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం రోడ్‌షో, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. '9వ తేదీ లోగా రైతుబంధు వేస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయనే కుట్ర చేసి, ఎన్నికల కమిషన్‌కు చెప్పి బంద్ చేయించిండు' అని ఆరోపించారు. "కరెంటు వస్తుందా..? పొలాలు ఎండుతున్నాయి.. కేసీఆర్ ఉన్నప్పుడు ఉన్న కరెంటు ఇప్పుడు ఎక్కడికి పోయింది. మంచినీళ్లు వస్తున్నాయా..? భగీరథతో బ్రహ్మాండంగా నీళ్లు ఇచ్చాం. మరి ఇప్పుడు ఏమైంది. ధాన్యం కొంటున్నారా..? వరికి బోనస్ బోగస్ అయింది. ఊర్లకు పోవుడు.. ఒట్లు పెట్టుడు కేసీఆర్‌ను తిట్టుడే రేవంత్‌రెడ్డి పని అయింది. పని చేసే సిపాయి ఎక్కడైనా ఒట్టు పెడతాడా..?" అని ప్రశ్నించారు.

అబ్‌కి బార్.. పెట్రోల్ డీజిల్ '400 పార్'

'దేశ ప్రధానిగా మోడీ పదేండ్లుగా పని చేసిండు. 150 హామీలు ఇచ్చిండు. ఒక్క హామీ నెరవేరిందా..? సబ్‌కా వికాస్ అంటూ సబ్‌కా సత్యనాశ్ చేసిండు. ఎక్స్‌పోర్ట్స్ బంద్ అయ్యాయి. ఇన్‌పోర్ట్సులు పెరిగాయి. మేకిన్ ఇండియా.. డిజిటల్ ఇండియా అన్నాడు. ఏమైనా జరిగిందా..?' అని ప్రశ్నించారు. రైతుల ఆదాయం రెట్టింపు జరగలేదని, రూపాయి విలువ పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇక్కడి కృష్ణా, గోదావరి నదుల నీళ్లను ఇతర రాష్ట్రాలకు తరలించుకోవాలని చూస్తోందని చెప్పారు. 'అబ్‌కి బార్ 400 పార్ అని మోడీ అంటున్నాడు. ఈసారి మోడీ వస్తే పెట్రోల్, డీజిల్ 400 పార్ అవుతాయి' అని అన్నారు. బీజేపీ ఎప్పుడైనా దోపిడీదారులు, పెట్టుబడిదారుల పార్టీయే తప్ప.. అది పేదల పార్టీ కాదని అన్నారు. తెలంగాణకు ఏనాడూ ఒక్క మంచి పని నరేంద్ర మోడీ చేయలేదని విమర్శించారు. పైగా తెలంగాణ ముచ్చట ఎప్పుడు వచ్చినా తల్లిని చంపి.. బిడ్డను బతికించారని ఓ దిక్కుమాలిన మాట మాట్లాడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతసేపూ మతవిద్వేషం.. ప్రజల మధ్య చిచ్చుపెట్టడం, గందరగోళం చేసుడే తప్ప.. ఏ ఒక్క మంచి పని ప్రజలకు చేసింది లేదని విమర్శించారు. అందువల్ల బీజేపీకి ఓటు వేసినా వేస్టే అని, ప్రజలకు ఏం లాభం జరగదని అన్నారు. దేశంలో సంకీర్ణ ప్రభుత్వమే రానుందని, బీఆర్ఎస్‌కు 10 నుంచి 12 సీట్లు ఇస్తే కేంద్రంలో కీలకం అవుతామని చెప్పారు. తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వం కాపాడేది బీఆర్ఎస్సేనని, కాంగ్రెస్ ఇచ్చిన పథకాలు మెడలు వంచి అమలు చేసే బాధ్యత బీఆర్ఎస్ తీసుకుంటుందని అన్నారు. కావునా లోక్‌సభ ఎన్నికల్లో జహీరాబాద్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గంపగోవర్ధన్, జాజాల సురేందర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ముజిబుద్దీన్ తదితరులున్నారు.

# భారీ వర్షం.. నీళ్లపాలైన ధాన్యం

- **ఈదురుగాలుల బీభత్సం**
- **పలుచోట్ల వడగండ్లు**
- **విద్యుత్ సరఫరాకు అంతరాయం**
- **సిద్దిపేట జిల్లాలో పిడుగుపాటుకు రైతు మృతి**
- **హైదరాబాద్‌ను ముంచెత్తిన వాన**

ఎండ, వడగాడ్పులతో మధ్యాహ్నం వరకు ఉక్కిరిబిక్కిరి చేయగా.. ఆ తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. మంగళవారం మధ్యాహ్నం నుంచి పలు జిల్లాల్లో ఈదురు గాలులు.. ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. అక్కడక్కడ వడగండ్లు, పిడుగులు పడ్డాయి. చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. సిద్దిపేటలో పిడుగుపాటుకు రైతు మృతిచెందాడు. కల్లాల్లోని ధాన్యం తడిసి రైతులకు తీవ్ర నష్టం జరిగింది. వర్షం వల్ల సాయంత్రం జరగాల్సిన రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచార సభలు రద్దయ్యాయి. హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈదురు గాలులతో కూడిన వర్షంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. వడగండ్ల వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నీళ్లపాలైంది. రాయికల్, కథలాపూర్, మేడిపల్లి మండలాల్లో మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలంలో పిడుగుపాటుకు గేదె మృత్యువాత పడింది. వేములవాడ, జూలపల్లి గన్నేరువరంలో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. సుల్తానాబాద్, చొప్పదండిలో భారీ వర్షానికి వ్యవసాయ మార్కెట్‌లోని వందల క్వింటాళ్ల ధాన్యం కొట్టుకుపోయింది. కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో జరగాల్సిన కాంగ్రెస్ జనజాతర సభ రద్దయింది.

ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన కురిసింది. దహెగాం మండల కేంద్రంలో తాటిచెట్టుపై పిడుగుపడి పూర్తిగా కాలిపోయింది. ఐనం, బీబ్రా, బోర్లకుంట తదితర గ్రామాల్లో గాలి వానతో పాటు వడగండ్లు పడ్డాయి. బీబ్రా గ్రామంలో విద్యుత్ తీగలపై చెట్లు విరిగిపడగా.. తీగలు ఇండ్లపై పడ్డాయి. బోర్లకుంట గ్రామంలో బొందుగుల స్వామి ఇల్లు కూలింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిముద్దయింది. పెంచికల్‌పేట్ మండల వ్యాప్తంగా కల్లాల్లో ఉన్న వరిధాన్యం తడిచింది. బెజ్జూర్ మండలంలోని కుకుడ, ముంజంపెల్లి గ్రామాల్లో వడగండ్ల వర్షం కురిసింది. కౌటాల మండలంలో నాగెపెల్లి గ్రామంలో పిడుగు పడి రైతు మోర్లె దస్రుకు చెందిన ఎద్దు మృత్యువాత చెందింది. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని పల్లి(కె), పల్లి(బి) గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. మంచిర్యాల జిల్లా జైపూర్, మందమర్రి మండలాల్లో అకాల వర్షం బీభత్సం సృష్టించింది. వరి ధాన్యం తడిసి పోయింది. వడగళ్ల వానకు కోత దశకు వచ్చిన వరిపైరు నేలకొరిగింది. మామిడి పంట నేలరాలింది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి, చింతలమానేపల్లి, పెంచికల్‌పేట, కాగజ్‌నగర్, కౌటాలా, సిర్పూర్(టీ) భారీ వర్షం కురిసింది.

తడిసి ముద్దాయిన ధాన్యం కుప్పలు

భూపాలపల్లి జిల్లా మహాముత్తారం, గణపురం మండలాల్లో మోస్తరు వర్షాలు కురిసాయి. ధాన్యం గింజలు నేల రాలిపోయాయి. మామిడి కాయలు నేలరాలాయి. పలుచోట్ల ధాన్యం తడిసి ముద్దవగా, కొన్నిచోట్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. ములుగు జిల్లా గోవిందరావుపేట మండల వ్యాప్తంగా ఉదయం నుండి సాయంత్రం వరకు ఈదురు గాలులతో కూడిన చిరుజల్లులు పడ్డాయి. మల్హర్‌రావు మండలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. ప్రధాన రహదారులకు ఇరువైపులా చెట్లు విరిగి కరెంట్ తిగలపై



పడటంతో విద్యుత్ సరఫరా నిలిపిపోయింది. వరంగల్ జిల్లా సంగెం మండలం కాట్రపల్లి గ్రామంలో ఈదురు గాలులకు మొక్కజొన్న పంటకు నిప్పు అంటుకొని దాదాపు 20 ఎకరాల వరకు పంట బూడిదైపోయింది. 10 ఎకరాలలో డ్రిప్ పైపులు పనికిరాకుండా కాలిపోయాయి. పంట విలువ దాదాపు రూ.10లక్షలు ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట డివిజన్ పరిధిలో వర్షానికి పంటల నష్టం జరిగింది. వరంగల్ కాశీబుగ్గ సర్కిల్ పరిసర ప్రాంతంలో వర్షపు నీరు మోకాలు లోతు వరకు నిలవడంతో చెరువును తలపించింది. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఖానాపూర్, చెన్నారావుపేట, పర్వతగిరి, రాయపర్తి, గీసుగొండలో ఉరుములు, మెరుపులు, గాలి దుమారంతో భారీగా వర్షం కురిసింది. రైతులు ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. పొలాల్లో ఉన్న పశుగ్రాసం ఈదురు గాలులకు కొట్టుకుపోయింది. మామిడి కాయలు నేలరాలాయి.

హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ జామ్..!

జంటనగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నాలాలు, డ్రైయినేజీలు పొంగి పొర్లాయి. పలు బస్తీలు, కాలనీలలో ఇండ్లలోకి వర్షం నీరు చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. వాహనాదారులు ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. సికింద్రాబాద్, చిలకలగూడ, మారేడుపల్లి, బోయిన్‌పల్లి, ప్యారడైజ్, ప్యాట్నీ, మలక్‌పేట, ఎర్రగడ్డ, అమీర్‌పేట, యూసఫ్‌గూడ, అల్వాల్, ఎల్బీనగర్, కాప్రా, సుచిత్ర జీడిమెట్ల, ముషీరాబాద్, చిక్కడపల్లి తదితర ప్రాంతాల్లో రోడ్లపైకి వరదనీరు చేరగా.. మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి, రాయదుర్గం, కొండాపూర్‌లో రోడ్లపై భారీగా వర్షం నీరు చేరడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. రాయదుర్గం బయోడైవర్సిటీ నుంచి ఐకియా వరకు, ఖాజాగూడ చౌరస్తా నుంచి డీపీఎస్ వరకు వాహనాల రాకపోకలు స్తంభించాయి. పలుచోట్ల చెట్లు విరిగి పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షంతో పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వర్షం, ఈదురుగాలులతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా బంద్ అయింది. ఇదిలా ఉండగా నగరంలో కురిసిన భారీ వర్షంపై జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ సమీక్షించారు.

పిడుగుపడి వ్యక్తి మృతి

సిద్దిపేల జిల్లా కుకునూర్‌పల్లి మండల కేంద్రంలో పిడుగుపడి వ్యక్తి మృతిచెందాడు. చెందిన సంఘటన కుకునూర్‌పల్లి మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. కుమ్మరి మల్లేశం(33) బర్రెల పాల పితకడం కోసం వ్యవసాయ బావి దగ్గరకి వేళ్లగా అకస్మాత్తుగా ఉరుములు మెరుపులతో వర్షం పడింది. దాంతో మల్లేశం చెట్టుకిందకు వెళ్లాడు. చెట్టుపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఆరుగాలం కష్టపడిన రైతులు వర్షం వల్ల ఆగమయ్యారు. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది.

# ప్రచారానికి.. నాలుగు రోజులే..!



**పీక్ స్టేజ్‌లో ప్రచారం**

**ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో అభ్యర్థులు**

**బస్తీల్లో ఊపందుకున్న ప్రచార హోరు**

**ఈ వారంలో నగరానికి రాహుల్, ప్రియాంక, మోడీ రాక**

లోక్‌సభ ఎన్నికల ప్రచార పర్వానికి ఇంకా నాలుగు రోజులే గడువుంది. ఈ నెల 13న పోలింగ్ జరగాల్సి ఉండగా.. రెండ్రోజుల ముందుగా 11వ తేదీ సాయంత్రానికే ప్రచారానికి తెరపడనుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు సభలు, రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్‌లతో హోరెత్తిస్తున్నాయి. ఆయా పార్టీల నాయకులు రోజులో రెండు మూడు నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు. ముఖ్యంగా తటస్థ ఓటర్లు, మహిళాసంఘాలు, కుల, కాలనీ సంఘాలతో పాటు ఇతర బలమైన వర్గాలే లక్ష్యంగా హామీలు గుప్పిస్తున్నారు. గ్రేటర్‌లోని సికింద్రాబాద్, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, చేవేళ్ల పార్లమెంట్ నియోజకవర్గాల బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ ప్రసంగాల్లో ఘాటైన వ్యాఖ్యలతో రాజకీయ వేడి పుట్టిన్నారు. మరోపక్క గడువులోగా అధిష్టాన పెద్దలతో బహిరంగ సభల నిర్వహణ ద్వారా ఓటర్లను తమ వైపు తిప్పుకొనే వ్యూహాలు సిద్ధం చేసుకున్నారు. ఈ మిగిలిన కొద్ది సమయాన్ని సద్వినియోగం చేసుకునే కార్యాచరణతో ముందుకెళ్తున్నారు.

ఎండల ఎఫెక్ట్.. రాత్రి వేళల్లోనూ ప్రచారం!

ఎండలు మండిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా గరిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో పెరుగుతున్న వేడి వాతావరణంతో సభలు, ప్రచార కార్యక్రమాలకు ఇబ్బందిగా మారిందని నగరానికి చెందిన పలువురు ముఖ్య నేతలు చెబుతున్నారు. సభలు, సమావేశాలకు జనసమీకరణ, నిర్వహణ కష్టతరంగానే ఉందని అంటున్నారు. ఉదయం వేళల్లో బస్తీలు, అపార్టుమెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, పార్కులు, జనసంచారం ఉండేచోట నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. సాయంత్రం కార్నర్ మీటింగ్‌లు, రోడ్డు షోలు నిర్వహిస్తున్నారు. చీకటి పడ్డాక ప్రచార సమయం ముగిసే వరకూ బస్తీలు, కాలనీల్లో పర్యటిస్తున్నారు. గడువు దగ్గరపడే కొద్దీ ఎండను దృష్టిలో పెట్టుకొని ఉదయాన్నే ఆ రోజు ప్రణాళిక మేరకు అసెంబ్లీ సెగ్మెంట్‌లోని ఆయా డివిజన్ల వారీగా వెళుతూ.. ప్రజలతో మమేకమవుతూ.. బిజీబిజీగా గడుపుతున్నారు. బస్తీలు, కాలనీల్లో స్థానిక సమస్యలను.. అక్కడ జరగాల్సిన అభివృద్ధి గురించి ప్రస్తావిస్తున్నారు.

నగరానికి అగ్రనేతల రాక..

లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు గడువు దగ్గరపడటంతో మూడు ప్రధాన రాజకీయ పార్టీల అగ్రనేతలు డజను మందికిపైగా రాజధానికి రానున్నారు. దాంతో ప్రచారం పీక్ స్టేజీకి చేరనుంది. పీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రేటర్‌లోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో ప్రచారం నిర్వహించారు. రానున్న రోజుల్లో మరిన్ని రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్‌లు జరపనున్నారు. ఈనెల 9న సరూర్‌నగర్‌లో జరిగే జన జాతర సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రానుండగా.. 10న ప్రియాంకా గాంధీ తాండూరు జనజాతర సభలో.. అనంతరం పలు అసెంబ్లీ సెగ్మెంట్లలో రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లలో పాల్గొననున్నారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ బస్సు యాత్ర సాగిస్తున్నారు. దాదాపు 14 రోజులుగా చేస్తున్న బస్సు యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. యాత్ర సందర్భంగా కాంగ్రెస్, బీజేపీలవి మోసపూరిత హామీలంటూ ప్రజలకు తెలియజేస్తూ ప్రచారాన్ని సాగిస్తున్నారు. బస్సుయాత్ర ముగిసిన వెంటనే.. 11వ తేదీన నాలుగు పార్లమెంట్ స్థానాలను కవర్ చేసేలా.. నగరంలో భారీ సభ నిర్వహించడంపై పార్టీ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈలోగా కేటీఆర్‌తో రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు. ఇక బీజేపీ తరపున ఇప్పటికే కేంద్ర హోం శాఖమంత్రి అమిత్‌షా, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రోడ్డుషోలు నిర్వహించారు. ప్రధాని మోడీ 10వ తేదీన ఎల్బీ స్టేడియంలో సభకు రానున్నారు. ఇతర రాష్ట్రాల సీఎంలు, కీలక నేతలు బుధవారం నుంచి శనివారం వరకు ఇక్కడే ఉండి ప్రచారంలో పాల్గొననున్నారు.

అసంతృప్తులకు గాలం..

ఎన్నికల ప్రచారం కొనసాగిస్తూనే పార్టీలు తమ బలాన్ని పెంచుకొనేందుకు ఇతర పార్టీల్లో అసంతృప్తులకు గాలం వేస్తూ చేరికలను ప్రోత్సహిస్తున్నా యి. అయితే కొత్తగా వస్తున్నవారికి.. పాత నాయకులకు సమన్వయం చేయటం.. ప్రచారంలో భాగస్వాములను చేయడం లేదని తెలుస్తోంది. మూడు పార్టీల అభ్యర్థులు బలమైన సామాజిక తరగతుల్లో పెద్ద మనుషులను కలుస్తూ అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.సీఐ రాజు వర్మ



గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేవిధంగా భరోసా కల్పించడం కోసమే ఈ ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించడం జరుగుతుందని సిఐ రాజు వర్మ తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ బస్టాండ్ తహసిల్దార్ కార్యాలయం మీదుగా పోలీస్ స్టేషన్ వరకు పోలీస్ స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ రాజు వర్మ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు టీ.వీ.సూరి.నర్సిరెడ్డి.మరియు సిఆర్పిఎఫ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏడు పదుల వయసులో కాలి నడకన కొండగట్టుకు!

గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం అతని భక్తి పారవ శ్యం ముందు మండే ఎండలు సైతం మంచు దుప్ప టిలా మారిపో యాయి. ఏడు పదు ల వయస్సులో ఒక ఆంజనేయ స్వామి భక్తుడు చర్ల నుండి కొండగట్టు వరకూ కాలినడకన చెప్పులు లేకుండా బయలుదే రడం చూపరులను విస్మయానికి గురి చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాత చర్ల ఆంజనేయస్వామి టెంపుల్లో పూజారిగా విధులు నిర్వహిస్తున్న మచ్చా వీర్రాజు చర్ల నుండి కొండగట్టుకు అంజన్న దగ్గరకు చెప్పులు లేకుండా వస్తానని మొక్కుకు న్నాడు. అనుకున్నదే తడవుగా మండే ఎండను కూడా లెక్క చేయకుండా బయలుదేరాడు. అంజన్న పై అతనికి ఉన్న భక్తిని పలువురు కొనియాడుతున్నారు.

## చిన్ననాటి మిత్రురాలికి ఆర్థిక సాయం



ప్రజా గొంతుక /కేసముద్రం/ మే /7

తమతో చదివిన బాల్య మిత్రురాలు కష్టాల్లో ఉందని తెలిసి అండగా నిలిచారు పూర్వ విద్యార్థులు. కేసముద్రం మండల కేంద్రంలోని జడ్పీఎస్ పాఠశాలలో 1990-91 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తమ తోటి స్నేహితురాలికి ఆర్థిక సాయం చేశారు. తమ స్నేహితురాలు ఇప్పుడు సింగ్ జ్యోతి భర్త వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు కొంత డబ్బు జమచేశారు. అలా పోగు చేసిన రూ.50,000 నగదును ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్నేహితురాలి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. ఆమె భర్త వెంకటేశ్వర్లు పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాటికొండ కిషోర్, నల్ల కిరణ్ కుమార్, సంక పెల్లి శ్రీనివాస్ రెడ్డి, గంట బాలకృష్ణ రెడ్డి, మునికుంట్ల కన్నయ్య, పాసి కంటి శ్రీనివాస్, పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి, కళావతి, ఉష, తులసి, జి.జ్యోతి, శోభ, ఏస్ జ్యోతి నిహారిక తదితరులు పాల్గొన్నారు

## చిన్ననాటి మిత్రురాలికి ఆర్థిక సాయం



ప్రజా గొంతుక /కేసముద్రం/ మే /7

తమతో చదివిన బాల్య మిత్రురాలు కష్టాల్లో ఉందని తెలిసి అండగా నిలిచారు పూర్వ విద్యార్థులు. కేసముద్రం మండల కేంద్రంలోని జడ్పీఎస్ పాఠశాలలో 1990-91 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తమ తోటి స్నేహితురాలికి ఆర్థిక సాయం చేశారు. తమ స్నేహితురాలు ఇప్పుడు సింగ్ జ్యోతి భర్త వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు కొంత డబ్బు జమచేశారు. అలా పోగు చేసిన రూ.50,000 నగదును ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్నేహితురాలి ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. ఆమె భర్త వెంకటేశ్వర్లు పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాటికొండ కిషోర్, నల్ల కిరణ్ కుమార్, సంక పెల్లి శ్రీనివాస్ రెడ్డి, గంట బాలకృష్ణ రెడ్డి, మునికుంట్ల కన్నయ్య, పాసి కంటి శ్రీనివాస్, పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి, కళావతి, ఉష, తులసి, జి.జ్యోతి, శోభ, ఏస్ జ్యోతినిహారిక తదితరులు పాల్గొన్నారు

## నామ నాగేశ్వరరావు గెలుపుకై బిఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి )మే7/



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ కొత్తగూడెం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ ఆధ్వర్యంలో కొత్తగూడెం లోని పివికె5,ఏరియా వర్క్ షాప్, హెడ్ ఆఫీస్ లలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విస్తృత పర్యటన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ఉద్యోగులను కలిసి కారు గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్ రావు, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం ఇంచార్జ్ ఉప్పలపాటి వెంకటరమణ, టీబీజీకేఎస్ రీజినల్ సెక్రటరీ కూసాన వీరభద్రం, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ భదవత్ శాంతి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ టీబీజీకేఎస్ కార్పొరేట్ ఏరియా ఇన్చార్జ్ తుమ్మ శ్రీనివాస్,జి సుజా శ్రీనివాస్, గణేష్, వెంకటేష్ ,శంకర్, సూర్యనారాయణ, శివ, సూరజ్,మోరే భాస్కర్, అనుదీప్, అశోక్, ఖాజా బి ఆర్ఎస్ పార్టీ టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు బుద్ధి చెప్తారు. రేగా

గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలో ఏర్పాటుచేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిందని ఆయన అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఈ సారి పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెపుతారని రేగా అన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరుగ్యారంటీలను అమలుచేయ రేవంత్ స్థాయికి తగ్గట్టు మాట్లాడాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సభలు వెల వెలబోతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలకు కూడా జనంరాని దయనీయస్థితి ఉందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఎద్దేవాచేశారు. బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షోకు విశేషస్పందన వస్తుందని జనం ఆయనకు నీరాజనాలు పడుతున్నారని రేగా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎంతోకాలం సాగించలేదని ప్రస్తుత ముఖ్యమంత్రికి వెన్నుపోటు పొడిచేందుకు పార్టీలోని శక్తులు పొంచిఉన్నాయని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు.మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపడుతుందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలో అమలుచేసిన ప్రభుత్వ పథకాలు మూలన పడుతున్నాయని కాంగ్రెస్ ఇచ్చిన ఆరుగ్యారంటీలు అమలుచేయడం లేదని రేగా విమర్శించారు.ఈ సమావేశంలో మండల కమిటీ అధ్యక్షుడు సోయం రాజారావు,ఎంపిపి గీద కోదండరామయ్య.దొడ్డి తాతారావు. అజీజ్,చింతా నాగుబాబు, ఇరసవడ్ల రాము,కాకి అనిల్,సోయం క్రిష్ణవేణి, బీరబోయిన జయమ్మ, పోలూరి సుజాత,సీతాపతిరాజు,ముమ్మనేని అరవింద్ పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదరించి సన్మానించు కున్న వాళ్లేనే చిధరరించుకోవడం ఎలా ?

ఆర్ ఎం పీ పి ఎం పీ ల ఆవేదన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల నియోజకవర్గం



కమిషన్ దందా మొదలెట్టిందే క్వాలిఫైడ్ వాళ్ళు, ఇప్పుడు తగుదునమ్మా అంటూ నీతులు చెబుతున్నారు, అయ్యా మీరే కదా ఐపి లో 30శాతం, ఓపి లో 20శాతం అంటూ రేట్లు నిర్ణయించి మా క్లినిక్కు ల ముందు నిలబడరు, సరే చాలా సంతోషం మీరే అన్నట్టుగా ప్రజారోగ్య రక్షణే మీ ధ్యేయం అయితే అంతకన్నా కావలసిందేమీ లేదు, అలాగే పని లో పని గా మెడిసిన్ లో కూడా పి సి డి కంపెనీలను దయచేసి పక్కన పెట్టండి, డాక్టరు చంద్రదత్ సార్ లాగా ఎం ఆర్ పి తక్కువ ఉండే మందులే రాసి పేదవారికి న్యాయం జరిగేలా చేయండి ఎవరు కాదంటారు. బయట ఎం ఎన్ సి కంపెనీల పాంటప్రజోల్ లాంటి (40ఎం.జి) అరవై డెబ్బయ్ రూపాయల్లో ఉంటే, మీ దగ్గర ఉండే పి సి డి వందకు పైన ఉంటాయి, జనరిక్ మందులు ఇంకా తక్కువగా ఉంటాయి. అలాగే కాల్షియం, మల్టీ విటమిన్స్ కూడాను, కనీసం యాంటీ బయోటిక్స్ కూడా అడ్డగోలు కంపెనీ లవి 70శాతం పై గా మార్జిన్ ఎక్కువ ఉండేవి రాస్తున్నది నిజం కాదా, అలాగే మీరు యశోదా, కేర్, కిమ్స్ లాంటి కార్పోరేట్ హాస్పిటల్స్ నుండి వచ్చే కమిషన్లు వదులుకుంటే సంతోషం, అప్పుడే పేదవారికి న్యాయం జరుగుతుంది. ఎం ఆర్ ఐ / స్కాన్ సెంటర్ ల నుండి క్వాలిఫై డాక్టర్లు కమిషన్ తీసుకునేది కూడా స్వచ్ఛందంగా వదిలేసుకోండి. అప్పుడే కదా మీరు వల్లించే ఆదర్శాలకు నిదర్శనమైన విలువ ఉంటుంది. ఇవన్నీ పక్కన పెట్టి ఆర్.ఎం.పీ %ಆ% పి. ఎం. పి.ల మీద పడితే ఎలా పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం.... చేసినట్టుగా ఉంది. మీకు ఏమి అన్యాయం చేశారు సార్ ఆదుకున్న వాళ్ళకే మీరు ఏమి సమాధానం చెబుతున్నారని ప్రశ్నిస్తున్నారు. దానికి మీ సమాధానం చెప్పగలరా ? చర్చలకు సిద్ధం అంటున్న మంచిర్యాల్ ఆర్.ఎం.పి %ಆ% పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సభ్యులు సమాధానం చెప్పాలను కుంటే సై లేకుంటే నై ఒకేనా డేటు మీరే నిర్ణయించండి.

# రఘురాంరెడ్డి విజయం తథ్యం

- భారీ మెజార్టీతో గెలిపిద్దాం
- బిఆర్ఎస్, బిజెపి లకు బుద్ధి చెబుతాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) మే 7





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సిపిఐ, సిపిఎం, టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక కొత్తగూడెం పట్టణంలోని శేషగిరి భవన్ నందు సిపిఐ అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్లమెంటరీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జరగనున్న పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. దేశంలో మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధిస్తుందనీ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి ప్రజా ఆదరణ కోల్పోయిన పార్టీలు గానే మిగులుతాయి అన్నారు. దేశంలో బిజెపి రాష్ట్రంలో బీఆర్ఎస్ గడిచిన 10 సంవత్సరాలలో కార్మికులకు తీరని అన్యాయం చేశారన్నారు. కార్మిక హక్కులను చట్టాలను హరించరని అన్నారు. దక్షిణ భారతదేశంలో అతిపెద్ద సంస్థగా ఉన్న సింగరేణినీ ప్రైవేటీకరణ పేరుతో అనేక చట్టాలను తీసుకువచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి గుర్తింపు సంఘంగా ఎన్నికైన ఏఐటీయూసీ అతిపెద్ద బలమైన సంఘమని ఆయన కొనియాడారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబిర్ పాషా మాట్లాడుతూ : సిపిఐ పార్టీ అనుబంధ సంఘమైన ఏఐటీయూసీ కి అనేక సంవత్సరాల అనుభవం ఉన్నదన్నారు. అనునిత్యం కార్మిక కర్షకుల సమస్యలపై పోరాటం చేస్తూ కార్మికుల పక్షాన నిలబడే కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు. సింగరేణి సంస్థలో జరిగిన కార్మిక ఎన్నికల్లో అనేక దఫాలు సింగరేణి సంస్థ కార్మికుల తరఫున ప్రాతినిధ్యం వహించిన ఘనత ఏఐటియూసిదే అని కొనియాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో మిత్ర పక్షాలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, క్రిస్టఫర్, వట్టికొండ మల్లికార్జున్, రమణ మూర్తి, వీరాస్వామి, గిద్దాడ నగేష్, కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, శివ ప్రసాద్, సిపిఐ నాయకులు నేరెళ్ల రమేష్, రామనాథం, మేరెడ్డి జనార్దన్ రెడ్డి, ఆసిఫ్, ఆభీద్, ఉర్దూగర్ చైర్మన్ నయిం ఖురేషి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ యడవల్లి నరేందర్ రెడ్డి





ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా/ నాగార్జున సాగర్ నియోజక వర్గం/హాలియా

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని4వ వార్డులో మజాహార్. మోహియుద్దిన్ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటుచేసిన నాలుగో వార్డ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యాలయాన్ని ప్రారంభించడం అనంతరం రఘువీరారెడ్డి గెలుపు కోరుతూ,ఇంటింటి ప్రచారం చేయటం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నకిరేకంటి సైదులు మాదిగ ,నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు డాక్టర్ పాండు నాయక్ ,పట్టణ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ నర్మటి వెంకటరెడ్డి ,కూన్రెడ్డి కృష్ణారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు నసీరుద్దీన్ ,ఆవుల శీను ,కర్ణ సాగర్, వర్కాల మల్లారెడ్డి, పొదిల శీను పానుగంటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు..

## రెడ్డి ఫ్యామిలీ హెూటల్ ప్రారంభించిన

# బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి







ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్/ నల్లగొండ జిల్లా/

నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, అనుముల మండలం, హాలియ మున్సిపాలిటీ పరిధిలో గల మిర్యాలగూడ రోడ్, శ్రీ లక్ష్మీ నరసింహ గార్డెన్స్ ప్రక్కన రెడ్డి ఫ్యామిలీ హెూటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తదనంతరం వంగాల భాస్కర్ రెడ్డి పాండు రంగారెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, మాజీ యంపిపి,తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,వినయ్ రెడ్డి, అంజిరెడ్డి,రిక్కల రామకృష్ణారెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,తేరా అఖిల్ రెడ్డి,గజ్జల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఇస్రం లింగస్వామి, గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి ఆర్ఎస్ఎస్ బిజెపి ఎన్డీఏ కూటమిని

# అధికారంలోకి రానివ్వకుండా చిత్తుగా ఓడించండి

ప్రజా గొంతుక న్యూస్/ రామగుండం

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రోజున సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గోదావరిఖని పవర్ హౌస్ కాలనీలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రచారం నిర్వహించారు.

ఈ ప్రచారం లో పాల్గొన్న సిపిఐ (ఎంఎల్)

న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఐ కృష్ణ,ఈ నరేష్ లు మాట్లాడుతూ, దేశంలో మతోన్మాద ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వ పాలనలో అనేక ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటుపరం చేసిందని, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతులను బానిసలుగా చేసే కుట్ర పన్నిందన్నారు.కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా చేసిందన్నారు. మైనార్టీ, క్రైస్తవులు, మహిళలు, దళితులపై దాడులు సాగుతున్నాయన్నారు.

కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు.

ఇలాంటి పరిస్థితులలో మరోసారి మతోన్మాద ఆర్ఎస్ఎస్, బిజెపి ఎన్డీఏ కూటమి ఈ పార్లమెంటు ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి రావాలని అనేక కుట్రలు కుయుక్తులు చేస్తుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అధికారంలోకి రాకుండా ఆర్ఎస్ఎస్ బిజెపి కూటమిని




చిత్తుగా ఓడించాలని సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ గా ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ ప్రచార కార్యక్రమం లో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బతుకుల రాజన్న, ఎం కొమరయ్య, సిహెచ్ అద్భేద్నేగో, ఎడ్ల రవికుమార్, ఐ సాంబయ్య, రాజన్న.తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ ఘనతే

కరపత్రాలతో ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలి

మండల అధ్యక్షులు ఆంజనేయులు,బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలో చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బక్కని రాములు, గ్రామ అధ్యక్షులు జంబు భీమయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ కరపత్రాలతో ముమ్మరంగా కార్యకర్తలతో ప్రచారం నిర్వహించి, ఉపాధి హామీ కార్మికులతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13న జరగబోయే చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలలో ఎంపీ రంజిత్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పథంలో నిర్వహించాలి అంటే ఇప్పుడు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిని మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఉపాధి హామీ పథకం ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. బడుగు బలహీన వర్గాలకు గతంలో ఇందిరమ్మ హయాంలో భూములు, బావులు, ఎడ్ల బండ్లు పంపిణీ చేసిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్ల రమేష్,నక్క నరసింహులు, రాజు,చింతకాయల అనంతయ్య, బక్కని ఆనందు, భక్కని వెంకటయ్య,మాజీ వార్డ్ మెంబర్ మోత్కూరు వెంకటయ్య, గురుడు వెంకటయ్య,బక్కని వెంకటయ్య,జంబు నరసింహులు, సైదుపల్లి వెంకటయ్య,సైదుపల్లి అనంతయ్య, గురుడు వెంకటయ్య,బక్కని వెంకటయ్య, మోత్కూరు వెంకటేష్,బక్కని మొగులయ్య, శ్రీను, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.







## మంత్రి తుమ్మల కు ఘన స్వాగతం పలికిన పొదెం



గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాచల నియోజకవర్గం వాజేడు మండలం ముఖ్య కార్యకర్తలు సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి వాజేడు మండల కేంద్రంలో ఘన స్వాగతం పలికిన భద్రాచలం మాజీ శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మరియు ఏఐసిసి సభ్యులు పొదెం వీరయ్య,ఈ సందర్భంగా వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు,తమ్ముళ్ల వెంకటేశ్వరరావు.చిడెం మోహన్ రావు గారు చిడెం సాంబశివరావు. వాసిరెడ్డి సాంబశివరావు,కోల్లపూడి వరుణ్, వాజేడు వెంకటాపురం మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మన్యం సునీల్,పూనెం రాంబాబు,మురహరి. ప్రసాద్ రాజు, జగన్ రాజు,మల్లె దుర్గ వాజేడు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## అన్మాస్ పల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన జడ్పిటిసి దశరథ్ నాయక్ కడ్తాల్



కల్వకుర్తి నియోజకవర్గం (ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు)

నాగర్ కర్నూలు పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా గ్రామీణ అభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఈరోజు కడ్తాల్ మండలంలోని అన్మాస్ పల్లి గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యువకుడు, విద్యావంతుడు బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చేయడంలో అపార అనుభవం కలిగిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. అలాగే ప్రచారంలో భాగంగా అన్మాస్పల్లి గ్రామానికి చెందిన భూదేవి మైసమ్మ కూతురు శిరీష వివాహ ఇటీవలే జరిగింది. ఆ పేదింటి వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5116/ రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ లలిత జ్యోతియ్య రైతు డైరెక్టర్ నరసింహ గ్రామ అధ్యక్షుడు మహేష్ నాయకులు విష్ణు భాస్కర్ ఈశ్వర్ దేవుల బ్రహ్మ మల్లేష్ శేఖర్ సురేష్ మల్లేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల వారి పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం



కల్వకుర్తి నియోజకవర్గం (ప్రజా గుంతక ప్రతినిధి బివి పార్థు)

మాడుగుల మండల పరిధిలోని నల్లవారి పల్లి గ్రామంలో నాగర్ కర్నూలు పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లురవి ని గెలిపించాలని నల్ల వారి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ కరపత్రాన్ని చూపిస్తూ కాంగ్రెస్ కు ఓటేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అవురుపల్లి గ్రామంలో జోరుగా టిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం



(కల్వకుర్తి నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు)

రంగారెడ్డి జిల్లా మాడుగుల మండల పరిధిలోని అవురుపల్లి గ్రామంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ఎస్పీ సపోర్టర్స్ ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు మండల సీనియర్ నాయకులు లాలయ్య గౌడ్ నిరంజన్ గౌడ్ కేశమోనిశీను గుడ్ల వెంకటయ్య బన్నె రాములు చిక్కల రాజు ప్రభు బబ్లు లింగం కిన్నెర పోచయ్య కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వలిమా కార్యక్రమంలో పాల్గొన్న ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్



ప్రజా గొంతుక ప్రతినిధి /షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా/నాగార్జున సాగర్ నియోజక వర్గం /హాలియా నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం హాలియా లోని లక్ష్మి నరసింహ్మా గార్డెన్స్ లో పేరూరు ఉదయ సముద్రం చెరువు మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్.గౌస్ బాబా కుమారుడు షేక్.అలీం పాషా వలీమా కార్యక్రమంలో పాల్గొని నూతనవరుడిని ఆశీర్వదించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ వారితో పాటు సీనియర్ మైనార్టీ నాయకులు షేక్.గౌస్, షేక్ జానీ, మోతిలాల్ నాయక్, గౌస్, అబ్దుల్, అన్వర్ పాషా, మన్నెం కోటి, రావుల రాము, మోకారాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరిలో అభివృద్ధి జరగాలంటే రాగిడి లక్ష్మారెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలి..



ప్రజా గొంతుక/మేడ్చల్ మల్కాజ్గిరి/తెలంగాణ క్రైమ్ బ్యూరో పెళ్లిమెల్లి సురేష్....

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ షామీర్పేట్ రంగయ్య..

మల్లంపేట్ 21 వార్డులో %దీ=ూ% పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డినీ గెలిపించాలని కారు గుర్తుకు ఓటెయ్యాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు 21 వార్డ్ ఇంచార్జ్ దుండిగల్ మున్సిపాలిటీ %దీ=ూ% పార్టీ వైస్ ప్రెసిడెంట్ షామీర్పేట్ రంగయ్య, గండిగూడెం గోపాల్ , 21వ వార్డ్ అధ్యక్షులు నవీన్,

21 వార్డ్ యూత్ అధ్యక్షులు కుమ్మరి ప్రశాంత్, 21 వార్డు వాసవి శ్రీనివాస్ యూత్ జనరల్ సెక్రెటరీ వార్డు సభ్యులు సూరారం సాయి, ప్రసాద్, నరసింహ, నవీన్, లైట్ల శ్రీనివాస్, యూత్ సభ్యులో పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి విజయవంతంగా గెలిపించాలని ప్రతి ఒక్కరి కోరడం జరిగింది.

## బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం



మనోహరాబాద్ 7మే(ప్రజా గొంతుక)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం ప్రారంభించారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామంలో మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి గెలుపు కోసం కుమారుడు సుజీత్ రెడ్డి స్థానిక నాయకులతో కలసి ప్రచారం చేసారు.సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విజయ్ వర్ధన్ రెడ్డి,పురం రవి కుమార్,రాహుల్ రెడ్డి,పురం గిరిధర్,వెంకటేష్,ఏషం వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## వెలువర్తిలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్



వలిగొండ మే 7 ప్రజా గొంతుక ప్రతినిధి:

వలిగొండ మండలంలోని వెలువర్తి గ్రామంలో.మంగళవారం నాడు పోలీసులు ముందస్తుగా పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పగడ్బందీ చర్యలు చేపడుతున్నారు ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో సురక్షితంగా జరిగేందుకు వలిగొండ ఎస్సై డి మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్. నిర్వహించారు ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు

## లక్ష్మీ కాలనీలో కొనసాగుతున్న ఆరోగ్య శిబిరం.



గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

డాక్టర్ శ్రీధర్ నేతృత్వంలో లక్ష్మీ కాలనీ లోఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. డాక్టర్ శ్రీధర్ మరియు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ఆరోగ్య అవగాహన కల్పించటం జ్వరంతో బాధపడుతున్న వారినుండి రక్త నమూనాలను సేకరించి టీ హబ్ కి పంపించారు.అనంతరం సబ్ యూనిట్ ఆఫీసర్ హనుమంతు నేతృత్వంలో ప్రతి ఇంటికి పైరత్నం స్ప్రేస్ స్ప్రే దోమలు నివారణ కొరకు చేయించడం జరిగినది. ఆరోగ్య కార్యకర్తలు అదేవిధంగా ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి నీటి నిల్వలను తొలగించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ మెడికల్ ఆఫీసర్ చర్ల, డాక్టర్ శిరీష మెడికల్ ఆఫీసర్ ఆర్ బి ఎస్ కే, డాక్టర్ శ్యాంప్రసాద్ మెడికల్ ఆఫీసర్ ఆర్ బి ఎస్ కే, సబ్ యూనిట్ ఆఫీసర్ హనుమంతు, హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్, హెల్త్ అసిస్టెంట్లు ధర్మారావు స్వరూప,హెల్త్ ప్రొవైడర్స్ శిరీష,గీత మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన ప్రభుత్వం మంచి చేసింది... ప్రజలంతా మన వైపు ఉన్నారు





కాంగ్రెస్, బిజెపిల మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు

ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ నేతలను ప్రజలే ప్రత్యక్షంగా నిలదీస్తున్నారు

గ్రామాలలో బిజెపికి ఎంత ఆదరణ ఉందో మీ అందరికీ తెలుసు!

కెసిఆర్ పాలనలోనే ప్రజలు బాగుపడ్డారు

పాలమూరు గడ్డపై గులాబీ జెండా ఎగర పోతుంది

ఈ వారం రోజులు కష్టపడి పని చేయండి

కంసాన్ పల్లి ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

బీఆర్ఎస్ లో చేరిన చౌలపల్లి కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక /మే 07(తెలంగాణ బ్యూరో)

మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గ

అన్నారు. మంగళవారం ఫరూఖ్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామంలో నిర్వహించిన ఎంపీ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. నాడు తెలంగాణ పల్లెలని పచ్చని పంటలతో కళకళలాడేవని, నేడు అవే పల్లెల్లో కరువు తాండవిస్తుందని, ఎక్కడ చూసినా ఎండిన పంటలు, ఎండుతున్న బోరుబావులు కనిపిస్తున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల పనితీరు, నేటి పాలకుల పనితీరును గుర్తించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. టిఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగితే, నేటి కాంగ్రెస్ పాలనలో కెసిఆర్ ఏ లక్ష్యంగా, ఆయనపై అర్థం లేని ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తున్నారే తప్ప ప్రజలకు ఏం చేస్తారో చెప్పడంలేదని వాపోయారు. ఎన్నికల ప్రచారంలో గ్రామాల ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే మాజీ సీఎం కేసీఆర్ పై ఎంత అభిమానం ఉందో తెలుస్తుందని, ఆయన నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని విషయం స్పష్టమవుతుందని అన్నారు. గతంలో కాలానుగుణంగా, ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేస్తే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను మాట అనే పదం లేకుండా పాలన చేస్తుందని వాపోయారు. గడిచిన నాలుగు నెలల్లోనే గ్రామాలలో అస్తవ్యస్తమైన పాలన కొనసాగుతుందని, ప్రజలు అన్ని విషయాలను గమనించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఏనాడు కూడా పాలమూరు ప్రజల బాగును కోరుకోని బిజెపి పార్టీ, మతాల పేరుతో రాజకీయాలు చేసే మోడీ ప్రభుత్వానికి పాలమూరు ప్రజల ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు. ఈ వారం రోజులపాటు ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త, నాయకుడు ఓ సైనికుడై పనిచేయాలని, టిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, నేటి కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ పనితీరును ఎండగడుతూ కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రజలను మరింత చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో బీఆర్ఎస్ కు వస్తున్న ఆదరణతో నాయకుల్లో నూతన ఉత్తేజం నెలకొంది. పార్టీలకతీతంగా కారు గుర్తుకు ఓటు వేస్తామని ప్రజలు ముందుకు రావడం పట్ల టిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నాయకులు పార్టీ మారినంత మాత్రాన భయపడవలసిన అవసరం లేదని, ప్రజలంతా గులాబీ పార్టీ వైపే ఉన్నారని ప్రజలే స్వచ్ఛందంగా చెప్పడం టిఆర్ఎస్ గెలుపుకు నిదర్శనమని పలువురు నాయకులు అభిప్రాయపడుతున్నారు. ప్రచార కార్యక్రమాలలో మండల, గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ లో చేరిన చౌలపల్లి కాంగ్రెస్ నాయకులు

ఫరూఖ్ నగర్ మండలం చౌలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యులు ఫిరోజ్, సత్తయ్య బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింలు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, బిశ్వ రామకృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి

నల్గొండ జిల్లా, నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండల కేంద్రములో పి.టి నరసింహారావు ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి నరసింహారావు మాట్లాడుతూ ప్రతి ఏటా సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుంది అని అలాగే ఈ సంవత్సరం కూడా బుసిరెడ్డి పాండురంగారెడ్డి చే సమ్మర్ క్యాంప్ ప్రారంభించడం జరిగిందని అన్నారు.పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు ఈ సమ్మర్ క్యాంప్ లు చాలా ఉపయోగపడతాయని కొనియాడారు.పాండురంగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాదు క్రీడలలో కూడా రాణించాలని కోరారు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాజీ యంపిపి, తిరుమలనాధ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, పిట్టల కృష్ణ, అబ్దుల్ కరీం,వల్లపు బ్రహ్మం, షేక్ ఖాన్ సాహెబ్,కటికల మల్లయ్య, నితిన్,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, రామకృష్ణారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను ఆదుకుంటాం:కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

కల్వకుర్తి/మే 7/(ప్రజా గొంతుక కల్వకుర్తి ప్రతినిధి):-

కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని తలకొండపల్లి మండలం వెల్జాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన నరేష్,పరశురాములు కుటుంబాలను ఆదుకొని వారికి అండగా ఉంటామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ ఇచ్చారు. కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాలను ఓదార్చారు. మృతుల కుటుంబాలకు వెంటనే తక్షణ సహాయంగా మృతుల కుటుంబాలకు నరేష్ కుటుంబానికి రూ.20 లక్షలు, పరశురాములు కుటుంబ సభ్యులకు రూ.30లక్షలు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఎమ్మెల్యే తరపున అందజేశారు.భవిష్యత్తులో వారి కుటుంబాల అండగా ఉండటమే గాక,వారి పిల్లల చదువును కొనసాగించేలా చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు.కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వారి స్వగ్రామాలకు తరలించారు. మృతుల కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి వారిని ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ తరఫున మృతుల కుటుంబాలను ఆదుకునేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కల్వకుర్తి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ ఇందిరా శోభన్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్,భూపతి రెడ్డి, జిల్లెల్ల రాములు, సంజీవ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# జోరుగా బిజెపి పార్టీ ఇంటింటి ప్రచారం

ఇంటింటికి మోదీ,గడప గడపకు బీజేపీ

గ్రామాలకు వచ్చే నిధులన్నీ మోదీ ఇచ్చినవే

ముచ్చటగా మూడోసారి నరేంద్రమోదీ ప్రధాని కావడం కాయం

చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయ దుందుభి మోగించడం ఖాయం

చౌడాపూర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య



**ప్రజాగొంతుక,చౌడాపూర్:**

చౌడపూర్ మండలంలోని కిష్టంపల్లి అనుబంధ కిష్టంపల్లి తండా లో మంగళవారం రోజున చౌడాపూర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య ఆధ్వర్యంలో ఇంటింటి కి బిజెపి పార్టీ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాసయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ గతపదేళ్లలో పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసారని,ఆర్థికంగా 5వ స్థానం లో ఉన్న భారత్ ను మొదటి స్థానంలో ఉంచడమే మోడీ లక్ష్యమని అన్నారు,గ్రామీణ ప్రాంతాలకు మోడీ చాలా రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్నారు,కరోన కష్ట సమయంలో మోడీ తీసుకున్న నిర్ణయం వల్లే ప్రస్తుతం మనం అంతా ఇలా బతికి ఉన్నాం,రెండు దోసుల కొవిడ్ 19 వాక్సిన్ ఉచితంగా అందించారు,ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామాలు అభివృద్ధి చెందడం కోసం మోడీ ఎంతగానో కృషి చేస్తున్నారు,

రాబోయే ఐదేళ్లలో అవినీతి రహిత పాలన ను అందించడమే బీజేపీ లక్ష్యమని అన్నారు,మరోసారి నరేంద్రమోడీ ప్రధాన మంత్రి కావడం ఖాయమని,అందులో చేవెళ్ల పార్లమెంట్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువకుడు,మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి

# రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి: డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

కల్వకుర్తి/మే 7/(ప్రజా గొంతుక కల్వకుర్తి ప్రతినిధి) :



కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వాహనం మితిమీరిన వేగంతో బైక్ ను ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు మృతి చెందడం దురదృష్టకరమని నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ విచారం వ్యక్తం చేశారు.మంగళవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించి, ఓదార్చారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్‌లో ఎమ్మెల్యే వాహనం అత్యంత వేగంతో గ్రామీణ రోడ్లపై మితిమీరిన వేగంతో అడ్డూ అదుపు లేకుండా ప్రయాణించడంతో బైక్ ను ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు పబ్బతి నరేష్, బైరవపాక పరుశరాములు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమన్నారు.ప్రమాదానికి కారకులైన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని, వాహనం నడిపిన డ్రైవర్ పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అన్నారు.మృతుల కుటుంబాల్లో ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం చెల్లించి,బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కనీసం వాళ్ల కుటుంబాలను ఆదరించే నాధుడు కరువయ్యాడని విచారం వ్యక్తం చేశారు.శవాన్ని కూడా ఫ్రీజర్లలో పెట్టలేని ఆసుపత్రి సూపరిండెంట్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు.బాధితుల కుటుంబం పిల్లలను ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల నుంచి ప్రత్యేకంగా కేటాయించి చదివించాలని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమంటూ



**బిపార్టీ ని విడి కాంగ్రెస్ పార్టీ లో చేరిన మాదారం బీఆర్ఎస్ నాయకులు**

ప్రజా గొంతుక / మే 7 /(తెలంగాణ బ్యూరో)

:-మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం ఊరుకొండ మండలం మాదారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది.బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు అందరూ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీసర్పంచ్ ధ్యప నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు.మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్రెడ్డి గెలుపు కోసం కష్టపడి కృషి చేస్తామని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరేమని మాజీ ఉపసర్పంచ్ హుస్సేన్,నాయకులు గోపాల శ్రీశైలం అన్నారు.కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సమక్షంలో ఉపసర్పంచ్ హుస్సేన్,వార్డు మెంబర్లు,గోపాల శ్రీశైలం,రాజేశ్వర్, జి,కుమార్,బాలగౌడ్,కృష్ణ,మల్లికార్జున్,జగన్ గౌడ్, తదితరులను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, మాజీ సర్పంచ్ నిఖిల్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

# కేసీఆర్, బీజేపీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్..

**- టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

రిజర్వేషన్లు ఎత్తివేయడం కోసం బీజేపీ ప్రయత్నం చేస్తోందని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆమె గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. నాలుగు వందల సీట్లు వస్తే రాజ్యంగాన్ని మార్చాలని బీజేపీ చూస్తోందన్నారు. 'సంపద పెంచుతాం.. పంచుతాం' ఇదే కాంగ్రెస్ నినాదమని తెలిపారు. కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇవ్వగానే బీజేపీ కుట్రలు మొదలు పెట్టిందని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టామన్నారు. దేశంలో అధికారంలోకి రాగానే మా ప్రభుత్వం కులగణన చేస్తుందని తెలిపారు.

రిజర్వేషన్లు కాపాడుకునేందుకు ఎస్సీ, ఎస్టీ ,బీసీ లు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యంగం ప్రమాదంలో ఉందన్నారు. దేశంలో భయానక పరిస్థితులు ఉన్నాయన్నారు. కేసీఆర్, బీజేపీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు బీజేపీ చేస్తున్న అన్యాయానికి కేసీఆర్ మద్దతు ఇస్తున్నారన్నారు. కేసీఆర్, బీజేపీ ముసుగు తీసేసి మాట్లాడితే మంచిదన్నారు. మోదీ ప్రధాని అయిన నాటి నుంచే రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర మొదలైందన్నారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ నేతలు బహిరంగంగా చెబుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకున్నట్లు ఉంది కేసీఆర్ పరిస్థితి అని పేర్కొన్నారు. తెలంగాణలో మా పార్టీ 14 సీట్లు గెలుపు పక్కా అని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి పేర్కొన్నారు.గతంలో గడిల పాలనను చూశారు.ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనను చూడండి అని ఆమె అన్నారు. గత పాలనలో స్వేచ్ఛ లేకుండా పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ దేశంలో పేదల కోసం ఆలోచించేది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. పేదల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా నిలబడుతుందన్నారు. గత బీఆర్?ఎస్ ప్రభుత్వం ఈ పదేళ్లలో కనీసం పేదలకు మూడు ఎకరాల భూములు, రేషన్ కార్డులైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. బీజేపీ అదాని, అంబానీల కోసం పనిచేస్తుందని విమర్శించారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాగానే యువతకు లక్షలాది ఉద్యోగాలు కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని చెప్పారు.బీజేపీ వాళ్లకు దమ్ముంటే ప్రజ్వల్ రేవణ్ణను పట్టుకోవాలని సవాల్ విసిరారు. బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపుల గురించి ప్రజలందరికి తెలిసిందే అని, దేశ ప్రతిష్ట కోసం మెడల్స్ సంపాధిస్తున్న మహిళా రెజ్లర్లను వేధించిన బ్రిజ్ భూషణ్ కు టికెట్



నిరాకరించినట్లే నిరాకరించి దొడ్డిదారిలో మళ్లీ ఆయన కుమారుడికే ఎందుకు టికెట్ ఇచ్చారని ప్రశ్నించారు. ముస్లింల పట్ల ప్రధాన మంత్రి, బీజేపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయని ధ్వజమెత్తారు. హిందూ ఆలయాలకు ఎందరో ముస్లింలు విరాళాలు కూడా ఇచ్చారన్నారు. ముస్లింల గురించి మోడీ అహంకారం, అధికార దాహంతో విచ్చలవిడిగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ దేశంలో హిందువులకు ఉన్న హక్కులు మిగతా అన్ని వర్గాలకు ఉన్నాయని, నరేంద్ర మోడీ కేవలం హిందువలకు మాత్రమే ప్రధాన మంత్రా? ముస్లింలకు ప్రధాన మంత్రి కాదా? అని నిలదీశారు. మధించిన ఏనుగు మాదిరిగా వ్యవస్థలన్నింటిని తొక్కివేస్తూంటే చూసి సిగ్గుపడుతున్నామన్నారు. ముస్లిం దేశాల నుంచి తనకు ఫోన్లు వస్తున్నాయని, హిందూ ధర్మాన్ని గౌరవించి కోట్లాది రూపాయలు వెచ్చించి తమ దేశాలలో హిందూ దేవాలయాలను నిర్మించి ప్రధాని మోడీని స్వాగతిస్తే ఆయన మాత్రం మీ దేశంలో ముస్లింలను కించపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. బీజేపీ చర్యలను చూసి ఆ దేశాల్లో ఉండే హిందువులు భయాందోళనలతో గడుపుతున్నారన్నారు. మొదటి ప్రధాని నెహ్రూ దూరదృష్టితో ఆలోచించి ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి మన వారు విదేశాల్లో సత్తా చాటేలా చేశారన్నారు. బీజేపీ నేతల వ్యాఖ్యల వల్ల విదేశాల్లో ఉన్న మనవారిపై అక్కడి వారు తిరగబడితే వాళ్లందరు ఏమైపోతారని కూడా ఆలోచించరా? అని ఆమె ఫైర్ అయ్యారు.

## బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ ఇంచార్జి గాండ్ల సమ్మయ్య రాజీనామా

**నన్ను నమ్ముకున్న కుల సంఘాలకు బి ఆర్ ఎస్ పార్టీ ద్వారా ఎ న్యాయం చేయలేదుత్వరలో తన అనుచర వర్గంతో కాంగ్రెస్ పార్టీలో చేరిక**

ప్రజా గొంతుక న్యూస్:



మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్.బి ఆర్ ఎస్ టౌన్ ఇన్చార్జి పార్టీ మారబోతున్నారు అని ఎన్నో కథనాలు వచ్చిన ఈరోజు అతను పార్టీకి పార్టీ సభ్యత్వానికి టౌన్ ఇన్చార్జికి రాజీనామా చేసినారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసి అనివార్య కారణాల వల్ల బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను. రాజీనామాకు గల ముఖ్య ఉద్దేశం నన్ను నమ్ముకొని కొన్ని కుల సంఘాలు, వృత్తి సంఘాలు ఇప్పటివరకు నాతోనే ఉన్నారు, కానీ అధికారంలో ఉన్నప్పుడు ఆ సంఘాలకు ఎలాంటి న్యాయం చేయలేకపోయాను, కనీసం ఈ ప్రభుత్వంలోనైనా వారికి న్యాయం జరుగుతుందనే మంచి ఉద్దేశంతో బిఆర్ఎస్ పార్టీని వీడుతున్నానే తప్ప ఎలాంటి స్వార్థం లేదు దీనిని గమనించగలరు. అలాగే ఇన్ని సంవత్సరాల నుండి పార్టీలో కలిసి పని చేసి, నాకు సహకరించిన బిఆర్ఎస్ పార్టీ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మీ విషయంలో ఎలాంటి ఇబ్బంది పెడితే పెద్ద మనసుతో మన్నించగలరని కోరినారు

## రిజర్వేషన్ల పై అసత్య ఆరోపణలు మానుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

భారతీయ జనతా పార్టీ మునుగోడు అసెంబ్లీ మండల కోఆర్డినేటర్ల కమిటీ,మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు ఆపై స్థాయి నాయకుల సమావేశం చౌటుప్పల్ మండల కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశ సందర్భంగా సోమవారం జరిగిన జన సభకు విచ్చేసిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిజేసి ఈ సభ విజయవంతమే బిజెపి అభ్యర్థి బూరనర్సయ్యగౌడ్ గెలుపుకు నాంది ప్రత్యర్థి పార్టీ నాయకులు బిజెపిని చూసి భయపడి అసత్య ఆరోపణలతో బిజెపి పై దుష్ప్రచారాలు చేస్తూ రాజ్యాంగం గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నదని.రిజర్వేషన్లను బిజెపి ప్రభుత్వం ఎత్తివేస్తుందని పదేపదే అసత్య ఆరోపణలను చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించి రిజర్వేషన్లను కొనసాగిస్తూ త్వరలో ఎస్సీ వర్గీకరణను బిజెపి పూర్తి చేస్తుందని అనేక సార్లు అంబేద్కర్ ను ఓడించి అవమాన పరిచిన కాంగ్రెస్ పార్టీకి రిజర్వేషన్ల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు.కార్యకర్తలు బిజెపి గెలుపే లక్ష్యంగా ఇంటి ఇంటికి ప్రచారాన్ని ఉదృతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రభరి వనంమధన్ మోహన్,దోనూరువీరారెడ్డి,దూడలభిక్షంగౌడ్,దర్శనంవేణు,సోమ నరసింహా,యాసఅమరేంద రెడ్డికోమటివీరేశం,బత్తులజంగయ్యగౌడ్,పిట్టలశ్రీను, చినుకని మల్లేశ్, నుర్వి రాజుగౌడ్, పెంబల్లజానయ్య,ముదిగొండఆంజనేయులు,పందులసత్యంగౌడ్,రాజేందర్నాయక్,నరసింహా, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం నెక్కొండ మండల కేంద్రంలో 3,4,5 వార్డులలో ఈ రోజు ఉదయం కరపత్రాలను పంచుతూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు ,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, కుసుమ చెన్నకేశవులు, చల్ల శ్రీపాల్ రెడ్డి, ఈదునూరి సాయి కృష్ణ, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సింగం ప్రశాంత్ ,ఆంజనేయస్వామి దేవాలయం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, ఈదునూరీ దిలీప్, కొలక నూరి శంకర్, కొత్తకొండ గణేష్, కక్కెర్ల నాగయ్య ,తాళ్లపల్లి భాస్కర్, వద్దే సూర్యనారాయణ, గంద్రకోటి దిలీప్ రావు, నరసింహారెడ్డి, తాళ్లూరు తిరుపతి, ముద్రబోయిన శ్రీకాంత్, చెన్నూరి కార్తీక్ ,దంతాల శ్యామ్, ఎండి హమీద్, ఎండి పాషా, శేక్ పాషా, హై ఫై సన్నీ, మోతే విక్కీ ,రామారావు, రాము, రామారపు గణేష్, ఇది నూరి వెంకన్న ,వద్దూరి



సారయ్య ,వనం ఏకాంతం, కందిక వీరస్వామి, మోతే రమేష్ ,తదితరులు బలరాం నాయక్ గెలుపు కొరకు ప్రచారం నిర్వహించారు

# ఎంపీ రంజిత్ రెడ్డి గెలుపే మా లక్ష్యం

**చేవెళ్ల గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురవేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం**

**జిల్లా కాంగ్రెస్ నాయకులు గణపురం బచ్చిరెడ్డి**

**కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపురం బచ్చిరెడ్డి కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ కరపత్రాలతో ప్రజల వద్దకు వెళ్లి ఇంటింటి ప్రచారం నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిగి శాసనసభ్యులు డాక్టర్ రామ్మోహన్ రెడ్డితోనె నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడుస్తుందని అన్నారు.ఘనపూర్ ఉమ్మడి గ్రామ పంచాయతీలోని పోచమ్మ తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఢిల్లీకి పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఘనాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు భరత్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,భాస్కర్ రెడ్డి,అంబయ్య, ఈడి దామోదర్, కొండ వెంకటేష్,మిద్య మాసయ్య, మిద్దె రామకృష్ణ,లేగల బాలయ్య,సత్య నాయక్ భీమ్లా నాయక్ చంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.







## గోపరాజు పల్లి లో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



మే 7 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని గోపరాజుపల్లి గ్రామంలో మంగళవారం టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఇంటింటికి తిరుగుతూ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్ పి టి సి.మొగుళ్ళ శ్రీనివాస్. తుమ్మల వెంకట్ రెడ్డి కీసర్ల సత్తిరెడ్డి మద్దెల మంజుల గాజుల అంజయ్య పి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల.9తేదిన భువనగిరికి కేంద్ర హెూంమంత్రి అమిత్ షా రాక



దాక్టర్ బూర నర్సయ్య గౌడ్
భువనగిరి.మే 7 ప్రజా గొంతుక ప్రతినిధి

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 9న. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా భారీ బహిరంగ సభకు హాజరైతున్న సందర్భంగా భువనగిరి పట్టణ పరిధిలోని రాయిగిరి గ్రామ సమీపంలో సభా ఏర్పాట్లను స్థానిక నేతలు బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి,పాశం భాస్కర్, పడాల శ్రీనివాస్,తో కలిసి పర్యవేక్షిస్తున్న భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రస్తుత బిజెపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తదితరులు

## 45 లీటర్ల నాటు సారా స్వాధీనం నలుగురిపై కేసు



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు ఆధ్వర్యం లో ఈ రోజు నెక్కొండ మండలంలోని చెరువు ముందు తండా, కున్సోతు తండా, చిన్న కార్పోలు గ్రామాల్లో ఎన్ఫోర్స్మెంట్ వరంగల్ టాస్క్ ఫోర్స్ వరంగల్ మరియు నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ అధికారులతో కలసి జాయింట్ రైడ్స్ నిర్వహించారు ఈ రైడ్స్ లో నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి, 45 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, 2300 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేశామని తెలిపారు ఈ దాడులలో అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు, ఏ ఈ ఎస్ మురళిధర్, శ్రీనివాస్ రెడ్డి, సీఐ లు నరేష్ రెడ్డి, రమేష్ చందర్, నాగేశ్వర్ రావు, ఎస్సై లు రాజన్న, చంద్ర శేఖర్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ కి ఎం. ఆర్. పి. ఎస్ సంపూర్ణ మద్దతు.. మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గోగర్ల. గౌతమ్



ప్రజా గొంతుక న్యూస్

్యల జిల్లా మంగళవారం.పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో బి. ఆర్. ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల. ఈశ్వర్ జిల్లా ఎం. ఆర్. పి. ఎస్ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ఎం. ఆర్. పి. ఎస్ జిల్లా అధ్యక్షుడు గోగర్ల. గౌతమ్ మంచిర్యాల ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో అన్నారు.ఎం. ఆర్. పి.ఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బి.ఎన్. రమేష్ కుమార్ ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.గత ఎన్నికల్లో బిజెపి,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ అనుకూలమని, సంపూర్ణ మద్దతు తెలుపుతామని చెప్పి మొండి చేయి చూపించిందని అన్నారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల. ఈశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంట్ కి పంపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ జిల్లాలో ఉన్న మాదిగ సోదరులు, సోదరి మణులు కొప్పుల. ఈశ్వర్ కి కేటాయించిన గుర్తుకు ఓటు వెయ్యగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. ఆర్. పి.ఎస్ నాయకులు సురేష్, జగదీష్,రమేష్, శ్రీనివాస్,గోవర్ధన్, తో పాటుగా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుంది







- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు
ప్రజా గొంతుక పెద్దపెల్లి :

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు. మంగళవారం మండలంలోని సుద్దాల, రేగడిమద్దికుంట, రామునిపల్లి గ్రామాలల్లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ,, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్విరామ కృషి చేస్తున్నారని ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని గత పాలకులు అభివృద్ధిని మరిచి తమ సొంత ప్రయోజనాల కోసం పనిచేశారని ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి మంత్రుల తో పాటు ఎమ్మెల్యేల మందిరం కృషి చేస్తున్నామని రానున్న రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి రాష్ట్రాన్ని అద్దం తునకల మార్చేందుకు కృషి చేస్తామని

# మతోన్మాద బీజేపీని ఓడిద్దాం, రాజ్యాంగాన్ని రక్షించుకుందాము

## - కాంగ్రెస్ అభ్యర్థులకే సిపిఐ(ఎం) పార్టీ మద్దతు

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

మంగళవారం సిపిఎం పార్టీ పెద్దపల్లి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ ముద్రించిన బిజెపి బందిఖానా నుండి దేశాన్ని కాపాడుకుందాం అనే పుస్తకావిష్కరణ చేయడం జరిగింది ఈ పుస్తకావిష్కరణకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యం రావు హాజరై మాట్లాడుతూ,, ఈనెల 13వ తేదీ జరిగే పాలమెంటు ఎన్నికలలో మతోన్మాద బీజేపీ దాని మిత్ర పక్షాలను ఓడించాలని అన్నారు ఇండియా వేదిక భాగస్వాములైన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. పదేండ్ల మోడీ పాలన ప్రజా సమస్యల పరిష్కరించడంలో విఫలమైందని ఎమర్జెన్సీ మించిన నియంతత్వ పోకడలు పోతుందని రాజ్యాంగ మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, లౌకిక విలువల మీద దాడి చేస్తుందని మతం పేరుతో రాముడు పేరుతో ప్రజాదృష్టిని మరలిస్తుందని మత ప్రాతిపదిక మీద ప్రజల మధ్య విభజన సృష్టిస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దుచేసి మతరాజ్యం స్థాపిస్తామని చెప్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రాల హక్కులను అధికారాలను మోడీ ప్రభుత్వం అరిస్తున్నదని జీఎస్టీ పేరుతో వనరులన్ని గుప్పిట్లో పెట్టుకుని బిజెపి ఇతర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురిచేస్తూ గవర్నర్లు తమ రాజకీయ ఏజెంట్లుగా వాడుకుంటునది కార్మిక చట్టాలను రద్దు చేసింది మూడు రైతు వ్యతిరేక చట్టాలు అమలు చేసేందుకు విఫల ప్రయత్నం చేసింది విద్య వైద్యం వ్యవసాయ రంగాలను కార్పోటీకరించేందుకు వేగంగా ప్రయత్నిస్తుంది విద్యుత్తు చట్టం సవరణల ద్వారా సాధారణ ప్రజల మీద భారాలు మోపుతూ ఈడి, ఐటి, సిబిఐ తదితర స్వతంత్ర వ్యవస్థలను ప్రధాని గుప్పిట్లో పెట్టుకుని తమకి లొంగనిహ్ వారి పైన దాడులు చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దదించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా రేపు గోదావరిఖనిలో జరిగే సిపిఎం పార్టీ పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశం మార్కండేయ కాలనీ బృందావన్ గార్డెన్ లో జరుగుతుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ,శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం నియోజకవర్గం,శాసన సభ్యులు గడ్డం వివేక్ చెన్నూరు నియోజకవర్గం కా".భూపాల్ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు,కా". పైళ్ల ఆశయ్య సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొంటారు.కావున అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పెద్దపల్లి ఏరియా కార్యదర్శి సీపెల్లి రవీందర్ ,జిల్లా కమిటీ సభ్యులు కల్లెపల్లి అశోక్,జిల్లా నాయకులు మొదుంపల్లి శ్రావణ్, జిల్లాల ప్రశాంత్,రాంచరణ్,సాగర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## గాలి, దుమారం లెక్కచేయని
# ప్రజలు విజయవంతమైన మంథని జన గర్జన సభ

రాజస్థాన్ ముఖ్య మంత్రి భజన్ లాల్ శర్మ
ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే 7

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్ద జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మంథని జన గర్జన సభకి ముఖ్య అతిధిగా రాజస్థాన్ ముఖ్య మంత్రి భజన్ లాల్ గారు పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ....

మంథని ప్రజలు గాలి దుమారం లెక్కచేయకుండా ఇంత పెద్ద ఎత్తున సభను విజయవంతం చేయడం ఆనందంగా ఉంది.

పెద్దపల్లి పార్లమెంట్లో బిజెపి పార్టీ అభ్యర్థి గోమాసె శ్రీనివాస్ భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని ఈ సభను చూస్తేనే అర్థమవుతుంది, 400 సీట్లతో మళ్లీ మూడోసారి అధికారంలోకి బిజెపి అధికారంలోకి రాబోతుందని, దేశం అన్ని విధాలుగా మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి మోడీ గారి ప్రభుత్వమే రావాలని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ ఆరు గ్యారెంటీలకు గ్యారెంటీ లేదని, గ్రామపంచాయతీలకు అభివృద్ధి కార్యక్రమాలకు వస్తున్న కేంద్ర ప్రభుత్వమేనని, అన్నారు...

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యలా ప్రదీప్ కుమార్ గారు అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గారు ,తమిళనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,వినోద్ సెల్వం గారు,మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి రెడ్డి గారు,పార్లమెంట్ ప్రభారీ నరేందర్ రెడ్డి గారు, సహ ప్రభారీ రమేష్ గారు, కో ఆర్డినేటర్ సుహాసిని గారు,పార్లమెంట్ కన్వీనర్ వేంకటేష్ గారు, కౌన్సిల్ మెంబెర్ కొండపాక సత్య ప్రకాష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు గారు , గొట్టిముకుల సురేష్ రెడ్డి గారు , కాటారం సింగిల్ విండో చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి గారు, కందుల సంధ్య రాణి,

కన్వీనర్ మల్కామోహన్ రావ్, కో కన్వినర్ నాంపల్లి రమేష్, సెన్సార్ బోర్డు మెంబెర్ బోగోజు శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతికుమార్,సీనియర్ నాయకులు మచ్చ గిరి రాము, మట్ట శంకర్,తదితరులు పాల్గొన్నారు.



# మే 8 లోగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

- సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య
ప్రజా గొంతుక పెద్దపల్లి :

పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ క్రింద పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకున్న వారు తమ ఓటు హక్కును ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం నందు మే -8 లోగా వినియోగించుకోవాలని పెద్దపల్లి సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య తెలిపారు పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద మంగళవారం పెద్దపల్లి సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు

ఈ సందర్భంగా సహాయ ఎన్నికల అధికారి గంగయ్య మాట్లాడుతూ, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ లోనీ రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, పెద్దపల్లి ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం నందు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి ఎంచుకున్న వారందరూ మే 8 లోపు వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.



# బిజెపి బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేయండి

## -సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై.యాకయ్య

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే 7

ఈరోజు మంథని పట్టణంలో బిజెపి బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం అనే బుక్ లెట్ ను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై యాకయ్య , కమ్యూనిస్టు నాయకుడు న్యాయవాది ప్రభుత్వం కే. రగోతం రెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కులం, ప్రాంతం, మతం, పేరుతో రాజకీయాలు చేస్తూ దేశ ప్రజల మధ్యన అనైక్యతను సృష్టిస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మికులకు, వ్యవసాయ కూలీలకు, విద్యార్థులకు యువకులకు,ఉపయోగపడే కార్యక్రమాలు తీసుకోలేదని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దేశ ప్రజలను మోసం చేసిందని అన్నారు. దేశానికి రక్షణ కేవలం మోడీ అని వ్యక్తిగత ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన వెంటనే నల్లధనాన్ని వెనక్కి తీసుకువచ్చి ప్రతి ఒక్క కుటుంబానికి 15000 వేస్తా అని ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. జీఎస్టీ పేరుతో పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. ప్రజలందరూ బిజెపి ప్రభుత్వానికి ఓటు హక్కుతో మతోన్మాద పార్టీ అయినా బిజెపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమిలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే 8-5-2024 రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని బృందావన్ గార్డెన్స్ లో సిపిఎం పార్టీ పార్లమెంట్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబోతున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ రాష్ట్ర ఐటీ %డ% ఇండస్ట్రీస్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు , రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ , చెన్నూర్ శాసనసభ్యులు గడ్డం వివేక్ , ఎంపీ అభ్యర్థి గడ్డం వంశి ,సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు భూపాల్, ఆశయ లు హాజరైతున్నారని అన్నారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్, నాయకులు ఆర్ల సందీప్, బావు రవి, విరుగురాల ప్రసాద్, కిష్టయ్య, పాల్గొన్నారు



## హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాలలో భారీ వర్షం...

చెరువును తలపించిన బాచుపల్లి..
ఉరుములు మెరుపులు రాళ్ల వర్షం..
వాహనాలు వర్షం నీళ్లలోమునిగిపోయిన వైనం..
బాచుపల్లి మల్లంపేట్ రోడ్ భారీ ట్రాఫిక్ జాం.
మల్లంపేట్ కాజిపల్లి రోడ్ లో నీళ్లలో మునిగి మొరాయించిన కార్లు, బైకులు..
వేసవి తాపంతో విలవిలలాడిన ప్రజలకు కాస్త ఉపశమనం..

ప్రజా గొంతుక న్యూస్/మేడ్చల్ మల్కాజ్గిరి/
తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..

వేసవి తాపానికి విలవిలలాడిన హైదరాబాద్ ప్రజలకు కాస్త ఉపశమనం దొరికినట్టు అయింది. బాచుపల్లి, మల్లంపేట్, నిజాంపేట్,కూకట్పల్లి, ఉరుములు మెరుపులు రాళ్లతో కూడిన వర్షం పడింది. దీంతో ప్రజలు కొంత ఉపశమనం పొందారు. నిన్న మొన్న కూడా 44, 45 డిగ్రీల ఎండ ఉష్ణోగ్రతతో విలవిలలాడిన ప్రజలు ఈ భారీ వర్షం పడడంతో కొంత ఉపశమనం పొందిన కానీ రోడ్లపై నీళ్లు నిలిచి వాహనాలు స్టార్ట్ కాక మురాయించడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు..



# జనసంద్రంగా ప్రజా ఆశీర్వాద సభ

**కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కింది**
**చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వరుని అధిక మెజారిటీతో గెలిపిద్దాం**
**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**
**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**

**కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):**
వికారాబాద్ జిల్లా కుల్కచర్ల, చౌడపూర్ మండలాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులతో చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ రెడ్డి ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ప్రకాష్ గౌడ్, చేవెళ్ల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్,వీరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిందని అన్నారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని మాయమాటలు చెప్పి రాష్ట్ర ప్రజలను మోసపూరితమైనటువంటి వాగ్దానాలు రేవంత్ రెడ్డి చేసి ప్రజలను మోసం చేశారని హెచ్చరించారు.కెసిఆర్ ఆయములోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి అంటే మే 13న జరగబోయే చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు అధిక సంఖ్యలో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వరుని అధిక మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు అనిల్ రెడ్డి,జడ్పిటిసి రాందాస్ నాయక్,చౌడపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కొత్తబలిజ రాజు, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మాజీ అధ్యక్షులు సారా శ్రీనివాస్,కార్యదర్శి గుండుమల్ల పెద్ద నరసింహులు, మాజీ ఎంపిటిసి మాల కృష్ణయ్య గౌడ్,పంచాయతీ రాజ్ రాష్ట్ర ఛాంబర్ కార్యదర్శి మందిపాల్ వెంకట్,కోఆప్షన్ సభ్యులు జుబేర్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్



పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



**ప్రజా గొంతుక పెద్దపెల్లి :**
పెద్దపల్లి మార్కెట్ యార్డును సందర్శించి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్.

## అసెంబ్లీ సెగ్మెంట్ రిజర్వ్ ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి

**- పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

**ప్రజా గొంతుక పెద్దపెల్లి :**
ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ కోసం రిజర్వ్ ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు మంగళవారం పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ రిజర్వ్ ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన ఈవీఎం యంత్రాలలో కొన్ని యంత్రాలు మరమ్మత్తులకు గురి కావడంతో రిజర్వ్ యంత్రాలను తీసుకొని పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించడం జరిగిందని తెలిపారు

భారత ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో 125 శాతం బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు అందుబాటులో ఉండాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు నుంచి కొంతమేర మరమ్మత్తుకు గురైన యంత్రాలు భర్తీ చేయడంతో ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ప్రస్తుతం 121 శాతం మాత్రమే ఈవీఎం యంత్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు

ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లో ఉన్న గ్యాప్ భర్తీ చేసేందుకు ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టామని, 10 బ్యాలెట్ యూనిట్లు 12 కంట్రోల్ యూనిట్లు, 5 వివిప్యాట్లు ర్యాండమైజేషన్ ద్వారా ధర్మపురి రిజర్వ్ పూల్ కు కేటాయించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, కలెక్టరేట్ సిబ్బంది కిరణ్, తదితరులు పాల్గొన్నారు.





## రఘునందన్ రావు గెలుపు కోసం బిజెపి ఇంటింటి ప్రచారం



**మనోహరాబాద్ 7మే(ప్రజా గొంతుక)**
మెదక్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం మండల పార్టీ అధ్యక్షుడు కమ్మరి నరేందర్ చారి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామంలో రఘునందన్ రావు గెలుపు కోసం మంగళవారం భారతీయ జనతా పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు భారతీయ జనతా పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.బీజేపీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కొత్తూరు మల్లేష్,బూత్ అధ్యక్షులు ఇరక్క గోపాల్,ఎర్రోళ్ల కృష్ణ,శంకర్,ఊట్ల రాజు,తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో రూమ్ టు రీడ్ ద్వారా ప్రతి రోజూ ఒక కొత్త కథ...



**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజా గొంతుక పెద్దపెల్లి :**
వేసవి కాలంలో పిల్లలు ఉల్లాసంగా గడిపేందుకు రూమ్ టు రీడ్ సంస్థ ప్రతి రోజు ఒక కొత్త కథ ఆడియో రూపంలో అందిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు

మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని క్యాంప్ కార్యాలయంలోని తన చాంబర్ లో రూమ్ టు రీడ్ ఉల్లాస సమయం పోస్టర్ ను ఆవిష్కరించారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వేసవి కాలంలో పిల్లలకు లెర్నింగ్ గ్యాప్ రాకుండా ఉండటం కోసం రూమ్ టు రీడ్ సంస్థ ఐ.వి.ఆర్.ఎస్. ను వినియోగించుకొని ఒక టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసి, ఇందులో పిల్లలకు ప్రతిరోజు ఉల్లాసవంతమైన కొత్త, కొత్త కథలు ఆడియో రూపంలో ఏర్పాటు చేయడం సంతోషకర మని కలెక్టర్ తెలిపారు

చిన్నపిల్లలు వేసవి సెలవులలో పాఠశాలకు దూరం కాకుండా, చదువుకు దూరం కాకుండా ఇది ఎంతో దోహదపడుతుందని, మంచి నీతి కథలు, చిన్న పిల్లల కథలు ప్రతి రోజు వినడం వల్ల వారి వ్యక్తిత్వ వికాసానికి సైతం చాలా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు రూమ్ 2 రీడ్ ద్వారా పిల్లలు కొత్త, కొత్త కథలను వినాలని అనుకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 040-4520-9722 కు ఫోన్ చేయాలని, ప్రతి రోజూ ఒక కొత్త కథ పిల్లలకు టోల్ ఫ్రీ ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, రీడ్ 2 రూమ్ సంస్థ రాష్ట్ర హెడ్ నరసింహాచారి,పాఠశాల అకడమిక్ అధికారి పీఎం షేక్, రీడ్ 2 రూమ్ సంస్థ రాష్ట్ర ప్రతినిధులు తేజస్వి, మధు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లుకు అండగా బీఆర్ఎస్ పార్టీ...






**- పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**

**ప్రజా గొంతుక పెద్దపెల్లి :**
రామగుండం నియోజకవర్గం గోదావరిఖని బస్టాండ్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆటో డ్రైవర్ల పెడుతున్న కష్టాలకు మద్దతు గా ఏర్పాటు చేసిన నిరసన దీక్ష లో పాల్గొన్న పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు గతంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పరిపాలన లో కాకా ను నమ్ముకున్న వారు తెల్లకార్డు హోల్డర్ గానే మిగిలిపోతారని, దళితులను వాళ్ళు ఎలాంటి న్యాయం చేయలేదని కొప్పుల ఈశ్వర్ ముందు వాపోయారు

ఈ కార్యక్రమంలో కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ,,

రాష్ట్రంలో 7 లక్షల 50 వేల ఆటో డ్రైవర్లు కాంగ్రెస్ పాలనలో ఆవేదన చెందుతున్నారు ఆటో డ్రైవర్లు ఆందోళన చెందవద్దని బిఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని కొప్పుల ఈశ్వర్ మనోధైర్యాన్ని ఇచ్చారు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు ప్రయాణ పథకంతో ఆటో డ్రైవర్ల ఉపాధి దెబ్బతిన్నాయని ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని అన్నారు

కాంగ్రెస్ పాలనలో ఫైనాన్స్‌లో కొన్న ఆటోలకు నెలనెలా ఈఎంఐ కట్టలేని దుస్థితి వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వపై కొప్పుల మండిపడ్డారు

వీరి కుటుంబాలన్నీ రోడ్డున పడటానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు,

ఆటోలు నడుపుకుంటూ జీవనం గడిస్తున్నా రోజుకు 500 సంపాదించే వీరికి కాంగ్రెస్ సర్కారు ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల కనీసం 100 కూడా సంపాదన రావడం లేదన్నారు ఫైనాన్స్‌లో అప్పు తీసుకుని ఆటోలు కొనుక్కుని, నెలనెలా ఈఎంఐ కట్టలేని పరిస్థితి ఉండగా, కుటుంబ పోషణ భారమై పోతుందన్నారు 48 మంది ఆటో డ్రైవర్ల ఆత్మహత్య చేసుకుని చనిపోతే కాంగ్రెస్ పార్టీ మంత్రులు ముఖ్యమంత్రి బిఆర్ఎస్ నాయకులే ఇలాంటివి చిత్రీకరిస్తున్నారు అని అంటున్నారు ఇప్పటి వరకు చనిపోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలను పరామర్శించిక పోగ వారి చావులను ఎగతాళి చేస్తున్నారు ఇప్పుడు ఆటో డ్రైవర్ల పరిస్థితి దిన దిన గండం, నూరేళ్ళు ఆయుష్షు అన్నట్లు ఉంది..

రానున్న రోజుల్లో రాష్ట్రంలో అన్ని పార్టీలకు మద్దతు తో ఈ ఆటో డ్రైవర్లకు న్యాయం కోసం ప్రభుత్వం పై పోరాటం ఉంటుందన్నారు

సర్కారు స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు.

## ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న యువకుడు

**మనోహరాబాద్ 7మే(ప్రజా గొంతుక)**
ప్రేమించిన అమ్మాయికి వేరే వ్యక్తితో నిశ్చితార్థం జరగడంతో ప్రియుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది.మండల కేంద్రానికి చెందిన సోహెల్(24),ఓ యువతి కొద్ది రోజులుగా ప్రేమించుకుంటున్నారు.ఇటీవల ఆ యువతికి వేరే వ్యక్తితో నిశ్చితార్థం జరిగింది.దీంతో తీవ్ర మనస్థాపం గురయ్యాడు.సోమవారం రాత్రి ఇంట్లో శాలువాతో ఫ్యాన్ కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.ప్రేమ విఫలమై జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడని తండ్రి పాషా ఇచ్చిన పిర్యాదు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.డెడ్ బాడీని పోస్టు మార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు.



# బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలవాలని ప్రత్యేక పూజలు

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాలయం వద్ద మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ ఉడుగు మల్లేశంగౌడ్,ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలునిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం 30,31,35బూత్ లలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ ఈ బూత్ లలో అత్యధిక మెజారిటీ వచ్చేవిధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోవరగంటిమహేందర్ గౌడ్,గోషికభాస్కర్,సుర్వి రాజుగౌడ్,తాధూరివెంకటెస్,ఎండిఖదీర్,గౌలిశ్రీను,మారుపాకశ్రీశైలంగౌడ్,మారుపాకచింటుగౌడ్,ఆవిరేణిప్రభాస్ రాజు, సుర్విగణేష్,సాయిరామ్,బాలకృష్ణ,మారయ్య,జనార్దన్,వెంకటేష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# మంథనిలో బిజెపి జన గర్జన సభ





ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే 7

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని మంథని అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్వహించిన జనగర్జన సభకు ముఖ్యఅతిథులుగా రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ కు శాలువాతో సన్మానించి, ఆహ్వానించిన బీజేపీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి.

పెద్దపల్లి జిల్లా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ చంద్రుపట్ల సునీల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి శ్రీ గోమాసే శ్రీనివాస్ ను గెలిపించాలని మంథని నియోజకవర్గ ప్రజలను అభ్యర్థించడం జరిగింది.

ఈ సందర్భంగా చల్లా నారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ...

నా మంథని నియోజకవర్గ అక్కచెల్లెళ్లకు, అన్నా తమ్ముళ్లకు నా హృదయపూర్వక శుభవందనాలు.

గత పది సంవత్సరాలనుండి మన బీజేపీ ప్రభుత్వం, నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్ని అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, భారత దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచింది.

మన దేశాన్ని ధర్మాన్ని కాపాడుతూ, మన దేశాన్ని, ధర్మాన్ని పట్టిపీడిస్తున్న రాక్షసులను అంతమొందించడానికే ఈ కలియుగంలో మోదీ అవతారం ఎత్తారు.

వేద భూమి, దైవ భూమి, కర్మభూమి అయినా భారతదేశాన్ని కాంగ్రెస్, పాకిస్తాన్, చైనా వామ పక్షాలు కూటమిగా ఏర్పడి నాశనం చేయాలనీ చూస్తున్నారు. అందరం ఐక్యంగా తిప్పి కొట్టాలి.

గత పాలకులు కాంగ్రెస్ అంతకంటే ముందున్న వారు మనల్ని హిందువులను బానిసలుగా చేసి మగవారిని చెరబెట్టి అమ్మాయిలను ఎత్తుకెళ్లిన విషయాలు మన తల్లులు పిల్లల్ని బరివాత ఆడించిన విషయాలు మరవద్దు.

ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు ధర్మం పక్షాన నిలబడాల్సింది పోయి దొంగలకు కొమ్ముకాసు ధర్మాన్ని అణచివేయాలని చూస్తున్నారు తగిన గుణపాఠం చెప్పాలి.

ఇవ్వాళా నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రతీ గ్రామ గ్రామాన జరుగున్న అభివృద్ధి చూసి ప్రపంచమే భారత్ వైపు చూస్తుంది. ఇంతటి గౌరవం తీసుకు వచ్చిన నరేంద్రుడుని మళ్ళొక్కసారి గెలిపించి అయన ఋణం మనం తీర్చుకోవాలి.

ముఖ్యంగా చెప్పాలి చెప్పాలి 60 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేయని, పట్టించుకోని అయోధ్యలో మన శ్రీరామచంద్రుని ఆలయాన్ని ఎలాంటి గొడవలు లేకుండా నిర్మించి బాల రాముని ప్రతిష్టింపజేసి, మన భారతీయుల 500 ఏళ్ల కలను సహకారం చేసిన ఘనత నరేంద్ర మోడీ ది.

ఇవాళ భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్క గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి మన పిల్లా పాపలు సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో పాడిపంటలతో ఉండాలని అయోధ్యలోని శ్రీ రాములవారి చలంబ్రాలను ప్రతి ఇంటికి ప్రతి గడపకు చేరవేసిన ఘనత నరేంద్ర మోడీ దే.

మరొక చెప్పుకోదగ్గ గొప్ప విషయం ఏమిటంటే 2019 వ సంవత్సరంలో ప్రపంచమే అల్లకల్లోలమవుతున్న సమయంలో భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ధైర్యం చేసి కోవిషీల్డ్, కో వ్యాక్సిన్ , కోవిడ్ 19 కి విరుగుడు మందు కనిపెట్టి, భారతదేశంలో ఉన్న నా అక్కాచెల్లెళ్లకు,అన్న తమ్ముళ్లకు, ఉచితంగా ఇంజక్షన్ వేసి దాదాపు 90 వేల రూపాయలను ప్రతి ఒక్క మనిషి మీద ఖర్చుపెట్టి దేశ ప్రజలనే కాకుండా , 60 దేశాల ప్రజలను కాపాడిన ఘనత మన నరేంద్రుడిది.

కాబట్టి ఇవాళ మన ప్రజలంతా నరేంద్ర మోడీ ని ఆశీర్వదించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

ఈరోజు మనం గ్రామాలలో ఎలాంటి పారిశుద్ధ్యం లేకుండా డ్రైనేజీ కాలువలు క్లీనింగ్ కావచ్చు. మన ఇళ్లలో ఉన్న చెత్తను కూడా ట్రాక్టర్ల సహాయంతో ఊరు బయటపడేస్తున్నారు.

మన ఊర్లో వెలిగే కరెంటు బుగ్గలు నరేంద్ర మోడీ వి, మన ఊర్లలో వేసే సిమెంటు రోడ్లు నరేంద్ర మోడీ , మన గ్రామ పంచాయతీలను కట్టించి నరేంద్ర మోడీ , మనకు ప్రధానమంత్రి కిసాన్ యోజన ఇచ్చింది నరేంద్ర మోడీ , 12 రూపాయలతో లైఫ్ టైం ఇన్సూరెన్స్ చేపించి రెండు లక్షల రూపాయలు భీమా ఇచ్చింది నరేంద్ర మోడీ , పల్లె ప్రకృతి వనాలు పెట్టించిన నరేంద్ర మోడీ , స్వచ్ఛ భారత్ కింద ఊర్లలో చెట్లు నాటించింది నరేంద్ర మోడీ , నేషనల్ హైవేలు వేపించింది నరేంద్ర మోడీ , మన ఊర్లలో స్మశాన వాటికలు కట్టించింది, సఫాయిల జీతం ఇచ్చింది, ఉపాధి హామీ పథకం కింద ప్రతి ఒక్క మనిషికి సగటుగా 300 రూపాయలు పెంచింది, ముద్ర లోన్లు ఇచ్చి నిరుద్యోగ యువతను ఆదుకున్నది ఇలా చెప్పుకుంటూ పోతే వందలాది సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మనం అడగకుండానే ఎన్నో చేసిన నరేంద్ర మోడీ ని, బీజేపీ పార్టీని గెలిపించాల్సిన అవసరం మన మీద ఎంతో ఉంది .

కానీ మనకు ఇక్కడ ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం, మన మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి అయినటువంటి శ్రీధర్ బాబు జ్ఞానవంతుడు విజ్ఞానవంతుడు చదువుకున్న వాడు అని ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి మూడుసార్లు మంత్రిగా, ఒకసారి విప్ గా నువ్వు భోగభాగ్యాలు అనుభవించావు కానీ మంథని నియోజకవర్గ ప్రజలకు నువ్వు చేసింది ఏంటి...??

మీ కుటుంబం నువ్వు ఆర్థికంగా రాజకీయంగా స్థిరపడ్డారు కానీ నీ వెనుకాల జరిగిన ఏ ఒక్క నాయకుడిని అన్నా ఆర్థికంగా రాజకీయంగా స్థిరపడేలా చేసినవా...??

నీ వెనుక తిరిగిన ఏ ఒక్కడికన్నా కార్పొరేషన్ చైర్మన్ లేక ఎమ్మెల్సీ ఇలాంటి నామినేటెడ్ పదవులు ఇచ్చి వాళ్ళని గౌరవించినవా...??

ప్రజలు నీ మాటలు నమ్మి నిన్ను చూసి ఓట్లు వేస్తే నువ్వు ప్రజలకు చేసిన న్యాయం ఏంటి...??

నిన్ను నమ్ముకున్న కార్యకర్తలను నట్టెంట ముంచి నువ్వు మాత్రం భోగభాగ్యాలు అనుభవిస్తున్నావు.

తలాపున పారుతుంది గోదారి మన నీళ్లు మనకే కావాలి అన్న నువ్వు ఇవ్వాళా ఏ ఒక్క రైతన్నకు నీళ్లు ఇచ్చినవా??

2009లో శ్రీపాద ప్రాజెక్టు మొదలుపెట్టి ఇప్పటివరకు కనీసం ఈ ఐదు మండలాల ప్రజలకి చుక్క నీరు తాగునీరు పంట నీరు ఇవ్వని దరిద్రమైన ఘనత నీది...

నువ్వు బాగా చదువుకున్న వాడివి నువ్వు ఈ ప్రాంతానికి ఏదో మంచి చేస్తావని ఇక్కడ ప్రజలు గుడ్డిగా నమ్మి నీకు ఓట్లు వేస్తే...

నువ్వు రెండుసార్లు మంత్రిగా చేసినప్పుడు కనీసం మంథని నియోజకవర్గంలో ఒక్క ఒక్క డిగ్రీ కాలేజ్ అయిన, ఒక ఐఐటీ కాలేజ్ అయినా, ఒక మెడికల్ కాలేజ్ అయినా, ఒక ఇంజనీరింగ్ కాలేజ్ అయినా, ఒక డిప్లమో మైనింగ్ కాలేజ్ అయినా కట్టించినవా...??

అంటే ఇక్కడి ప్రజలు ఓట్లే కావాలి కానీ వారు బాగోదు నీకు అవసరం లేదా...?

కాటారం మండలంలో ఒక ఐటిఐ కాలేజ్ ఉంటే కనీసం దాని బాత్రూం వసతులు సరిగ్గా చేయలేదు నువ్వు...

అదే ఇంజనీరింగ్, డిప్లొమా కాలేజ్ మన మంథని నియోజకవర్గంలో ఉంటే తాడిచెర్లలో ఉన్న ఏఎంఆర్ సంస్థలో పనిచేయడానికి ఇక్కడ ఉన్నవాళ్లే ఉద్యోగాలు చేసుకొని అభివృద్ధి పడేవారు కదా..

అయినా నీకు మంథని నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి చెందుతే నిన్ను పట్టించుకోరు అన్న ఉద్దేశంతో, బయటి ప్రజలకు అమ్ముకొని సంచులు నింపుకుంటున్నావు కదా....

**బయటి నుండి వచ్చిన వాళ్ళు నౌకరిదారులు మనవాళ్లు పని వాళ్ళ...??**

నువ్వు తెలంగాణ రాష్ట్రంలో మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉన్నావు కదా...

అంటే ఆర్థికంగా ప్రజలను వెనుకబడి ఉన్న ప్రజలను నువ్వు వాళ్ళ బలహీనలను, ఆసరాగా చేసుకుని 1000 రూపాయలు ఇచ్చి, మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేసుకుని గెలిచినావు...

నువ్వు అభివృద్ధి ఏం చేయక ఓట్ల సమయంలో వచ్చి ఓటుకు వెయ్యి రూపాయలు, గడియారాలు, బియ్యము, చెక్కర,పప్పులు, పంచి గెలిచినావు.

శ్రీధర్ బాబు మీరు చేసిన ఇంకో దిక్కుమాలిన పని ఏమిటంటే మీరు ఒక బ్రాహ్మణుడు అయి ఉండి మా పేద ప్రజలను తాగుడికి బానిసలు చేసి, దాదాపు మంథని నియోజకవర్గం లో 6 కోట్ల రూపాయల మద్యం వాళ్లకు మందు తాగించి ఆ మద్యం మత్తులో ఓట్లు వేయించుకున్న దుర్మార్గుడు వి నువ్వు...

ఆ మద్యం మత్తులో మా యువకులను బానిసలుగా చేసినవ్, మా ఆడబిడ్డలకు ఎం సమాధానం చెప్తావ్..

ఆరెందా గ్రామంలో బ్యాక్ వాటర్ ద్వారా దాదాపు 400 ఎకరాల భూమి ముంపుకు గురి అయితే కనీసం నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం ఇప్పించని వాడివి నువ్వు..

ల్యాండ్ అక్యువేషన్ చేపించకుండా మా రైతులను అరిగోసలు పెడుతూ దాదాపు 6పంటల నష్టపరిహారాన్ని ఇప్పంచని రైతు ద్రోహివి...

నీ సొంత మండలంలో ఒక్క 100 పడకల హాస్పిటల్ ఉందా...??

కనీసం ఒక్క మండలంలో అయిన ఒక డిగ్రీ కాలేజీ కట్టించినవా...??

**ఎందుకు ఈ చేతకాని పాలనా చేస్తున్నారు...**

ఓట్లు రాగానే మా మంథని నియోజకవర్గం మీద పడి, డబ్బుల సంచులతొ వచ్చి మా ఓట్లను కొనుకొని రాజ భోగాలు అనుభవిస్తున్నారు.

ఇప్పటి పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కూడా డబ్బు సంచులతో రెడీగా ఉన్నాడు కానీ మన పేదింటి బిడ్డ మన కాటారం బిడ్డ బీజేపీ అభ్యర్థి గోమాసా శ్రీనివాస్ ని గెలిపించాలి

ఈ కార్యక్రమంలో వేలాదిగా తరలి వచ్చి సభను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదములు

ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ లు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ జడ్పీ చైర్మన్లు, బీజేపీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, ఏబీవీపీ నాయకులు, బీజేపీ యూత్ నాయకులు ఉన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటి ఇంటికి ప్రచారం



**చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి**

**దామెర భీమనపల్లి ఎంపిటిసి సిలివేరు విష్ణు**

ప్రజా గొంతుక / మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

మర్రిగూడ మండలం దామెర బీమనపల్లి గ్రామంలో మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటి ఇంటి ప్రచారం కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిలివేరు విష్ణు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గారెంటీలను ఖచ్చితంగా నెరవేరుస్తుందని, భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సిలివేరు విష్ణు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, సైదులు గోపాల్ రెడ్డి, జిల్లా శంకర్, చిలివేరు శంకర్, శ్రీశైలం, కడారి యాదయ్య, చెక్క సురేష్, నడిమింటి శ్రీను, సుధాకర్ రెడ్డి, గోవిందు భిక్షము, ఎల్లాపల్లి లింగయ్య, వెంకటరెడ్డి, పెద్దయ్య, జిల రమేష్, ఈరి నర్సింహా, జిల్లా ముకేశ్, ప్రకృద్దీన్, గొద్దతి శ్రీను, నడిమింటి జంగయ్య, కర్నాటి కృష్ణయ్య, లక్ష్మయ్య, నక్క గిరి, సత్తయ్య, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోరుగా బిజెపి ఇంటింటి ప్రచారం

**దళిత బస్తిలోని 7,8 వార్డుల్లో ముమ్మరంగా ప్రచారం**

**జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్**

**దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ్యం శ్రీనివాస్ మాట్లాడుతూ**

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మోడీనీ మరోసారి ప్రధానమంత్రి చేయాలని దళిత బస్తిలోని 7,8 వార్డుల్లో ముమ్మరంగా ప్రచారం జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ్యం శ్రీనివాస్ దళిత ముమ్మరంగా ప్రచారం నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛందంగా దళిత కాలనీవాసులు తమ మద్దతు బీజేపీ అభ్యర్థి కొండకు అని తెలియజేశారు.ముఖ్యంగా ఏబిసిడి వర్గీకరణ అంశమును మోడీ పరిష్కరిస్తారని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో



సమస్య పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చినందుకు మేమందరం బిజెపికీ మద్దతిస్తామని ప్రజలు స్వచ్ఛందంగా తెలిపారు. భారీ మెజారిటీతో చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థిని కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డాక్టర్ జానకి రామ్ చౌహన్,మండల కోశాధికారికాటన్ పల్లి మహిపాల్, శివుని చంద్రమౌళి, తిర్మలాపూర్ వెంకటయ్య గౌడ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జోరుగా ప్రచారాలు ఊపందుకున్న చేరికలు...!







ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నుండి పలు గ్రామాల ప్రజలు పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొనిపార్టీలోచేరుతున్నారు.జనగామజిల్లా,బచ్చన్నపేటమండలం,కట్కూరు గ్రామం నుండి డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లనాగుల వెంకట చారి ఆధ్వర్యం లో పిఎసిఎస్ డైరెక్టర్ గడిపే ప్రభాకర్, మాజీ డైరెక్టర్ గడిపే సిద్ధ నర్సయ్య, మాజీ సర్పంచ్ టేకులపల్లి సుగుణ, మాజీ ఉపసర్పంచ్ లింగంపల్లి రాజు, సీనియర్ నాయకులు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు జరిగాయి .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు లక్ష్యంగా చేరికలు మండలంలో ఊపందుకున్నాయని అన్నారు. మండలంలో సాల్వపూర్ మన్నాన్నపల్లి, లింగంపల్లి, కొన్నే పడమటి కేశవాపూర్ గ్రామంలో మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో భారీగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు. జంగిటి విద్యనాథ్, వేముల వెంకట్ గౌడ్, పిన్నింటి కావ్య రెడ్డి, బాపురెడ్డి, మహేందర్, గ్రామ అధ్యక్షులు పుట్ట నర్సింహులు, పిట్టల శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, శంకరయ్య, శివ, అజయ్, అభి, రాములు పాల్గొన్నారు.

## కడియం కావ్య గెలుపు కోరుతూ ఇంటింటి కి బొట్టు



ప్రజాగొంతుకన్యూస్/లింగాలఘణపురం

మండలం లోని వడ్డిచెర్ల గ్రామంలో మంగళవారం మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోరుతూ ఇంటింటి కి బొట్టు కార్యక్రమం నిర్వహించి కడియం కావ్య ను అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.కార్యక్రమం లో భాగంగా తదితరులు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు కోతి రాములు, సీనియర్ నాయకులు చిటుకుల వెంకటేష్,పసునూరి ఉపేందర్, పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మధుసూదన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



ప్రజాగొంతుక,చౌడాపూర్:

మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు సుమారు 350 మంది గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది.కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పండుగ చెన్నయ్య,అంజయ్య,సున్నాల వెంకటేష్,గ్రామ పెద్దలు గుండు పెద్ద అంజిలయ్య,యూవకులు సురేష్,చిన్న,బాల్ రాజ్,రవి,అంజయ్య,యాదయ్య,గ్రామ యూవకులు,మహిళలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో కలవడం జరిగింది.ఈ సందర్భంగా మధుసూదన్,రీతిక్ రెడ్డి,పెంటన్న,మాట్లాడుతూ....పార్లమెంట్ ఎన్నికల్లో నిస్వార్ధ ప్రజా నాయకుడు రంజిత్ రెడ్డికి మద్దతుగా నిలబడి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పని చేయాలని వారు కోరారు.దేశ ప్రజాస్వామ్య,రాజ్యాంగ పరిరక్షణకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసి కాంగ్రెస్ ని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కాంగ్రెస్ న్యాయం చేసేందుకు కట్టుబడి ఉందని,అందుకోసం చేవెళ్లే ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్రంలో మాదిరిగానే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ విజయ కేతనం ఎగరేస్తున్న నేపథ్యంలో అత్యంత భారీ మెజారిటీతో చేవెళ్లే కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డిని పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యతను ప్రతి కాంగ్రెస్ అభిమాని,కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజా గోవర్ధన్ రెడ్డి,చౌడాపూర్ సలీం,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారం జోరు పెంచిన బిఆర్ఎస్



గెలుపు ఖాయం అంటున్న మాజీ
మంచిర్యాల్ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు

పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని మంచిర్యాల మున్సిపాలిటీ లోని వార్డు నెం.02%డ%12 లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, కరపత్రాలు పంచుతూ, ప్రజలను కోరిన మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపల్లి దివాకర్ రావు అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు 6 గ్యారంటీలను అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఒట్టు వేసి దొంగ ప్రమాణాలు చేస్తున్నారు, కానీ రేవంత్ రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి శ్రీనివాస్, వంగల రాజేశం తూముల శ్రావణ్, పదాల శ్రీనివాస్ మరియు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పెద్దపల్లి పార్లమెంటులో గెలిచేది కాంగ్రెస్ అంటున్న



మంచిర్యాల్ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల్ నియోజకవర్గం / దండేపల్లి**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మంచిర్యాల జిల్లా మంగళవారం రోజున దండేపల్లి మండలంలోని తాళ్లపల్లి, నాగసముద్రం, మాకుపేట్, లింగాపూర్, గుడిరేవు, అల్లీపూర్, మాదాపూర్ (మ్యాదరపేట్), నర్సాపూర్ గ్రామాలాల్లో ప్రచారం నిర్వహించి మే 13వ తేదీ జరగబోయే పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గడ్డం వంశీ కృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని పెద్దపల్లి పార్లమెంట్ సీటు కాంగ్రెస్ వైపేనని ఆయన ప్రజలందరినీ కోరిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.

## అకాల వర్షంతో రైతంగం ఆగమాగం....







ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలంలో అకాల వర్షం బీభత్సం సృష్టించింది భారీ ఈదురు గాలులతో, సుమారు గంటసేపు వర్షం కురిసింది, కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యం మరియు మొక్కజొన్న వర్షంతో పూర్తిగా తడవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు కాంట పెట్టిన ధాన్యం తడిసిపోయింది,మండలంలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం పూర్తిగా తడవడంతో ఆగంలో రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## మానసిక వికలాంగులకు అన్నదానం చేసిన జగదాంభమ్యాచింగ్ సెంటర్ యజమాని



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్/నల్లగొండ
జిల్లా /నాగార్జున సాగర్ నియోజక వర్గం /హాలియా

నల్లగొండ జిల్లా నల్లగొండ ఎస్పిటి మార్కెట్ జగదాంబ మ్యాచింగ్ సెంటర్ యజమాని సంగెం "శాంత ధనుంజయ్"యొక్క కూతురు"కీ"శే" స్వర్గీయ" "రుద్రబిందు 29" వ" జయంతి సందర్భంగా అక్షర కిరణం మానసిక వికలాంగుల ఆనంద నిలయం.నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా.లోని అక్షర కిరణం లోని మానసిక వికలాంగులకు అన్నదానం చేసినారు. సార్ మీకు మీ కుటుంబ సభ్యులకు అక్షర.. కిరణంతరుపున హృదయపూర్వక ధ్యవాదములు తెలుపుతూ.. సదా మీ సేవలో.. మీ మేదరి పరంథ కిరణ్ కుమార్

## మానవతా దక్పథంతో తోటి ఆటో మృతుడి కుటుంబానికి సహాయపడిన ఆటో యూనియన్ సభ్యులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల్ నియోజకవర్గం / నస్పూర్

కృష్ణ కాలనీ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు పనస సత్తన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అంద చేసిన కృష్ణ కాలనీ మిత్రులందరికీ, సింగరేణి కార్మికులకు , నాయకులకు, అందరికీ కృష్ణా కాలనీ ఆటో యూనియన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ రోజు పనస సత్తన్న కుమారులకు ఆర్థిక సహాయం అక్షరాల 29,000 రూపాయలు, క్వింటాల్ బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగింది. సత్తన్న కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి కృష్ణ కాలనీ ఆటో యూనియన్ తరపున ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు. కృష్ణ కాలనీ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్, కాలనీవాసులు మానవత దృష్పదాన్ని చాటినారు. కృష్ణ కాలనీ ఆటో యూనియన్ అధ్యక్షులు రాగిడి రాజు, భద్రం తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ భోగి సమ్ములు, కోశాధికారి బొబ్బల కుమార్, గుడి కందుల శివ, రహీం, వినోద్, చిందం తిరుపతి, శీను, అక్బర్, రాజయ్య, భాస్కర్, రాజేశం, శేఖర్, కృష్ణా కాలనీ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం



జిల్లా నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్

**కుల్కచర్ల ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం సాల్విడ్ గ్రామంలో పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా నాయకులు సాల్విడ్ విట్టల్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కరపత్రాలతో ఇంటింటికి వెళ్లి ప్రచారం కార్యక్రమం నిర్వహించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలి అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు చెప్పే దొంగ మాటలు నమ్మి మోసపోకూడదని అన్నారు.చేవెళ్ల పార్లమెంటు ఎన్నికలు ముగిసిన వెంబడే సార్వత్రిక ఎన్నికలలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి అందుతాయని వారు ధీమా వ్యక్తం చేశారు.కాబట్టి మే 13న జరగబోయే ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని రంజిత్ రెడ్డిని అధిక మెజారితో చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కావలి హన్మంతు,లక్ష్మయ్య, హన్మంతు,శ్రీను,లాలూ,గడుసు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సర్ప్రైజ్ వాహనాల తనిఖీలు..

కోహెడ మే.07 (ప్రజా గొంతుక న్యూస్)



సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహణలో భాగంగా.. కోహెడ పోలీసు స్టేషన్ పరిధిలోని, గొట్లమిట్ట గ్రామ శివారులో.. కోహెడ ఎస్ఐ తిరుపతి తన సిబ్బందితో మంగళవారం తనిఖీలు చేపట్టారు. చింతలపల్లి రమణ వాహనంలో ఎలాంటి ఆధారాలు లేని, తీసుకెళ్తున్న 2,00,000/- రూ. లను, అలాగే.., బొమ్మదేవేన శ్రీనివాస్ వాహనంలోని 66,000/- రూ లను పోలీసులు సీజ్ చేశారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ గారి ఆదేశానుసారం, లోక్ సభ ఎన్నికల సందర్భంగా సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని ఎస్.ఐ తెలిపారు. 50 వేల రూ.ల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు తీసుకెళ్ళాలని తెలిపారు. "పై" సీజ్ చేసిన డబ్బులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని, గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగింది. డబ్బులకు సంబంధించిన ఆధారాలతో డబ్బులు రిలీజ్ చేసుకోవచ్చని ఎస్.ఐ తెలిపారు.

## సొంత గూటికి చేరిన పెండ్రు సుమంత్ రెడ్డి

ప్రజాగొంతుక/మంథని/మే 7



రామగిరి మండలం బుధవారంపేటకు చెందిన మాజీవార్డు సభ్యుడు రామయ్యపల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడు పెండ్రు సుమంత్ రెడ్డి ఐటి,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీదర్ బాబు సమక్షంలో తిరిగి సొంత గూటికి చేరారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమా సురేష్ రెడ్డితో పాటు మండల కాంగ్రెస్ నాయకులు,మున్సిపల్ కౌన్సిలర్లు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

అకాల వర్షంతో నష్టపోయిన గోపాల్ నగర్ గ్రామానికి చెందిన వల్లాల శ్రీనివాస్, పిట్టల నరసయ్య కుటుంబాలకు బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నగేష్ కమిటీ సభ్యులు తక్షణసాయంగా ఒక్కరికి 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు . బాధితులు మా పరిస్థితిని చూసి మా కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన దాతలకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గంగారబోయిన మహేందర్ ,వల్లాల సత్యనారాయణ బొమ్మ జనార్ధన్, నీల నవీన్, నిల కృష్ణ, చింతల కరుణాకర్, మామిడాల నరసింహులు సోల బాలరాజు ,దుండ కేశవులు, గంగరబోయిన ఐలయ్య, బులగం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేసింది...

**బిజెపికి ఓటు వేసి ప్రధానమంత్రిగా మోదిని గెలిపిద్దాం**
**-పైస రాజశేఖర్ మాదిగ**
**ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు**

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అల్వాల రాజు మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిలుగా కర్ణాటక ఎమ్మెల్యే ఉదయ్ కుమార్ శెట్టి,ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ బిజెపి నియోజవర్గ ఇన్చార్జ్ హరి గౌడ్ మరియు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బెజడి బీరప్ప లు మాట్లాడుతూ " తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న 3 ఎస్సీ రిజర్వడ్ ఎంపి స్థానాలు మరియు కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వడ్ అసెంబ్లీ స్థానాల్లో ఒక్క టికెట్ కూడా కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహం పట్ల మాదిగ ప్రజల హృదయాలు ఆవేదనతో రగిలిపోతుంటే నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు పుండు ముందు కారం చల్లినట్లుగా ఉందని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రజల ముందు ముఖ్యమంత్రి స్థాయిలో అబద్ధాలు చెప్పడం సరికాదు అని అన్నారు.

రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీం కోర్టులో నియమించిన ఉద్ధండుడైన అడ్వకేట్ ఎవరో, ఆయన పేరు ఏమిటి బయట పెట్టాలని అన్నారు.ఫిబ్రవరి 6,7,8 తేదీలలో సుప్రీం కోర్టులో విచారణ జరిగితే 6 వ తేదీన మంత్రివర్యులు దామోదర రాజనర్సింహా నేతృత్వంలో సుప్రీం కోర్టుకు వచ్చిన బృందం ప్రెస్ మీట్ పెట్టి వివేక్ టాంకా అనే న్యాయవాదిని తెలంగాణ ప్రభుత్వం తరుపున నియమిస్తున్నట్లు ప్రకటించారు .కానీ 7 వ తేదీన జరిగిన విచారణలో వివేక్ టాంకా పాల్గొనలేదు. మరి ఎవరు వాదనలు వినిపించారో రేవంత్ రెడ్డి గారే చెప్పాలని అన్నారు.7 వ తేదీన ఆఘమేఘాల మీద సిద్దార్థ లుద్రా అనే న్యాయవాదిని నియమిస్తే కనీసం వర్గీకరణ మీద అధ్యయనం చేసే సమయంకుడాలేదు.అందువల్ల కోర్టు హాల్ లోనే మంద కృష్ణ మాదిగ లుద్రా వర్గీకరణ ప్రాముఖ్యతను వివరించి కోర్టులో వినిపించాల్సిన అంశాలను వివరిస్తే వాటిని వాదనలు లద్రా వినిపించారు. ఇందులో మీ పాత్ర ఏమైనా ఉందా? అని రేవంత్ రెడ్డినీ ప్రశ్నించారు.మాదిగలను మభ్య పెట్టడానికి ఎందుకు అబద్ధాలు చెబుతారని అన్నారు.అలాగే మంద కృష్ణ మాదిగ జైలులో ఉన్నపుడు నేనే న్యాయవాదిని పెట్టానని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి ఆ న్యాయవాది ఎవరో తెలుపాలని అన్నారు. మంద కృష్ణ బెయిల్ కు రేవంత్ రెడ్డి కి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఎమ్మార్పీఎస్ లీగల్ సెల్ కు సంబంధించి మాదిగ లాయర్స్ ఫెడరేషన్ సంస్థయొక్కన్యాయవాదులంతా ఒక బృందంగా ఏర్పడి తమ శక్తిని ధారపోసి బెయిల్ తెచ్చారని అన్నారు. అయితే మంద కృష్ణ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ సమాజం యావత్తు మద్దతుగా నిలబడిందని అలాగే రేవంత్ రెడ్డి కూడా మద్దతు తెలిపారని అన్నారు. అంతేకాని బెయిల్ విషయంలో రేవంత్ ప్రమేయం లేదని అన్నారు.రేవంత్ రెడ్డి మాదిగలకు చేసింది తక్కువ, చెప్పేది ఎక్కువ అని అన్నారు.

రేవంత్ చేసిన దానికన్నా మాదిగలే అత్యధికంగా రేవంత్ రెడ్డికి మేలు చేశారని అన్నారు.

అది సాక్షాతూ రేవంత్ రెడ్డి స్వయంగా ఒప్పుకున్నారని అన్నారు .డిల్లీలో జరిగిన మాదిగల సభలో మాట్లాడుతూ " మొదటి సారి జెడ్పీటీసీగా నిలబడితే మంద కృష్ణ మాదిగ కార్యకర్తలే గడప గడపకు తిరిగి నా గెలుపును భూజలకెట్టుకొని గెలిపించుకున్నరని,



రెండవ సారి మ్మెల్సీ గా నిలబడితే మంద కృష్ణ అనుచరులే ప్రజాప్రతినిధుల కాళ్ళు వెళ్ళు మొక్కి గెలిపించారని, కొడంగల్ ఎమ్మెల్యేగా గెలువడనికి, మల్కాజ్ గిరి ఎంపీ గా గెలిచి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావడానికి నా రెడ్డి కులస్థులు నాతో ఉన్నారో లెరో కానీ మాదిగలు మాత్రం నా వెన్నంటే ఉన్నారని రేవంత్ రెడ్డి ప్రకటించాడు.నా కుటుంబం కోసం ఎంత అంకితభావంతో పని చేస్తానో మాదిగల కోసం కూడా అంతే అంకితభావంతో పని చేస్తానని రేవంత్ అన్నారు.

మరి ఇప్పుడూ ఆ నిబద్దత ఎటు పోయింది? మీ రెడ్డి కులానికి 6 ఎంపీ టికెట్ల ఇప్పించుకున్న మీరు మాదిగలకి ఒక్క టికెట్ కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు..రేవంత్ రెడ్డి గత వంద రోజుల్లో మాదిగలకు కల్పించిన ప్రాతినిధ్యం అరకొరగా ఇచ్చినవే. వాటిని గొప్పగా చెప్పుకోవడం సిగ్గు చేటు.రెడ్డిలకు ఇచ్చిన పదవులు ఎన్ని? మాదిగలకు ఇచ్చిన పదవులు ఎన్ని లెక్కలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు.సీఎంఓకార్యాలయంలో సంగీత అనే అధికారి ప్రోటోకాల్ పదవి అన్నిట్లో చివరిది. విప్ పదవి అడ్లుర్ లక్ష్మన్ కుమార్ ఒక్కడికే ఇవ్వలేదు.అవి నలుగురుకీ ఇచ్చారు. నిజాయితీ ఉంటె రెడ్డిలకు నాలుగు మంత్రి పదవులు ఇచ్చారు, మాలలకు ఉప ముఖ్యమంత్రి, స్పీకర్ పదవి ఇచ్చారు,మాదిగలకు కూడా మరో మంత్రి పదవి ఇచ్చి మాట్లాడాలని డిమాండ్ చేశారు.మంత్రి పదవులు గూర్చి మాట్లాడకుండా పార్లమెంట్ స్థానాల గూర్చి మాట్లాడకుండా భవిష్యత్ లో పార్టీ పదవులు, నియామక పదవులు ఇస్తామని మాట్లాడడం మాదిగలను అవమానించడమే అని అన్నారు. ఊడిగం చేయడానికీ మాదిగలు పార్టీ పదవులు ఇస్తానని చెప్పడం, అధికార పదవులు రెడ్డిలకు మాలలకు దోచి పెట్టడం రేవంత్ రెడ్డి మనస్తత్వానికి నిదర్శనం అని అన్నారు..కాంగ్రెస్ పార్టీ మాదిగలను దూరం చేసుకుంటుంది అందుకు కారకుడు ఖర్గే, రేవంత్ రెడ్డి మాత్రమే అన్నారు.

చేసిన తప్పులను సరిదిద్దుకుని పార్లమెంట్ స్థానాల్లో మాదిగలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి, లేని యెడల ఈ ఎన్నికల్లో మాదిగలను కాంగ్రెస్ ఓటు అడుగవద్దు.

మాదిగలు కాంగ్రెస్ ను బొంద పెట్టడానికే ఈ ఎన్నికలలో ఓట్లు వేస్తారని తెలిపారు.

ఈ సమావేశంలో బిజెపి బిజెపి సీనియర్ నాయకులు బల్ల శ్రీనివాస్ ఏనుగుల రవి బిజెపి మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి మరియు బిజెపి మాజీ మండల అధ్యక్షులు సద్ది సోమి రెడ్డి, బంగారి మహేష్ ,ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు అల్వాల అనిల్ కుమార్ మాదిగ,నల్ల అంజయ్య,వేచరేణి వెంకటేష్,బంధారం చిరంజీవి తుడుం రాజ్ కుమార్ శాంతి కుమార్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రంలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలి



**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / మంచిర్యాల్ నియోజకవర్గం / నస్పూర్

లోక్‌సభ ఎన్నికలు-2024లో భాగంగా మే 18వ తేదీన పోలింగ్ అనంతరం జూన్ 4వ తేదీన జరుగనున్న కౌంటింగ్ ప్రక్రియ కొరకు జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం హాజీపూర్ మండలం ముల్కల్లలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు, 003-బెల్లంపల్లి (ఎస్.సి) శాసనసభ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి, 0004-మంచిర్యాల శాసనసభ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి వి.రాములు, ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్.ఎ., ఆర్ ఉఆర్), 002-చెన్నూర్ (ఎస్.సి) శాసనసభ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి డి.చంద్రకళ, హాజీపూర్ తహశిల్దార్ పి.సతీష్‌కుమార్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గానికి జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.), 008-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి కౌంటింగ్ జరుగుతుందని, కౌంటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ హాల్‌లు, కౌంటర్లు, విద్యుత్, ఇంటర్‌నెట్, త్రాగునీరు ఇతరత్రా పూర్తి సదుపాయాలు కల్పించాలని తెలిపారు. మే 18న పోలింగ్, జూన్ 4ఉన కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి జూన్ 6వ తేదీ వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చింది కాంగ్రెస్...నీలం మధు

**భారీ ర్యాలీతో నీలం మధుకు ఘనస్వాగతం పలికిన మహిపాల్ రెడ్డి.....**

మనోహరాబాద్ 7మే(ప్రజా గొంతుక)

తెలంగాణ ప్రజల ఆకాంక్షను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని,అందుకు అందరం కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రంగాయపల్లి గ్రామం వద్ద మాజీ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం కన్వీనర్ చిట్కుల మైపాల్ రెడ్డి అధ్వర్యంలో వేలాదిగా కార్యకర్తలతో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు స్వాగతం పలికారు.వారితో పాటు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి,మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు భూమిరెడ్డి,ఎలక్షన్ రెడ్డి లు,రాష్ట్ర కాంగ్రెస్ మహిళా పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి లు పాల్గొన్నారు.అక్కడి నుండి చెట్ల గౌరారం,దండుపల్లి,కాళ్ళకల్ గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ఏండ్ల దొరల రాజ్యంలో రాష్ట్రాన్ని దోచుకున్నారని,రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసారని,ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అద్వర్యంలో ప్రజా పాలనతో రాష్ట్రం ముందుకు పోతుందన్నారు.కూతురు కవిత లిక్కర్ దందాలో కోట్లు గడించ జైలు పాలయిందని,ఫోన్ టాప్పింగ్ కేసులు,కాళేశ్వరం,మల్లన్న సాగర్ అవినీటితో త్వరలో కెసిఆర్ జైలు కెల్లడం ఖాయమని అన్నారు.బీజేపీ రాజ్యాంగాన్ని రద్దు చేసి,బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని అన్నారు.ఇందిరాగాంధీ పాలించిన మెదక్ గడ్డపై తనను ఎంపీగా గెలిపిస్తే త్వరలోనే కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రాగానే అటు కేంద్ర నిధులు,ఇటు సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో రాష్ట్ర నిధులతో ఈ నియోజకవర్గంలోని అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.అలాగే గ్రామాల అభివృద్ధికి పాటుపడతానని వారు తెలిపారు.ఆగష్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ జరుగుతుందని వారు తెలిపారు.అతి పెద్ద పారిశ్రామిక వాడైన కాళ్ళకల్ గ్రామంలో కార్మికుల కోసం ఆసుపత్రిని కట్టిస్తామని,పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణలు ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం కన్వీనర్ చిటుకుల మైపాల్ రెడ్డి,ఉమ్మడి మండల సొసైటీ అధ్యక్షుడు మెట్టు బాలకృష్ణారెడ్డి,మాజీ రైతు సంఘం చైర్మన్ సుధాకర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి,వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి,నాయకులు



నర్సింహచారి,వీరబోయిన గోపాల్,లద్దిపీర్ల శ్రీనివాస్,వీరబోయిన నరేష్,ధర్మెంధర్,శ్రీహరి,రమేష్ చారి,తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బిజెపి పార్టీ ఇంటింటి ప్రచారం



**కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం**
**మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బందయ్య**

ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండలంలోని గుబ్బడి తండా, పాచావు కుంట తండాలలో మంగళవారం రోజున ఇంటింటి బీజేపీ పార్టీ ప్రచారం చేయడం నిర్వహించడం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని నరేంద్ర మోడీ చేసిన పథకాల గురించి చెప్పుకుంటూ మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుకు వేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల అధ్యక్షులు బందయ్య,వికారాబాద్ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శ్రీనివాసులు,

మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,చౌడాపూర్ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు రమేష్,శీను,నరేష్,రమేష్, వెంకటేష్,సోమయ్య,రఘు,నవీన్, శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కంకణాల నివేదిత రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు

నల్లగొండ జిల్లానాగార్జున సాగర్ నియోజకవర్గం నిడమనూర్ మండలంలో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోసం నిడమనూరు మండలం లో కరువు పని చేసే కూలీలను కలిసిన నాగార్జున సాగర్ నియోజక వర్గ ఇన్చార్జి శ్రీమతి కంకణాల నివేధితరెడ్డి పాల్గొన్నారు.

# మూడు లక్షల మెజార్టీతో గెలవబోతున్నాం

**ఎలక్షన్ అప్పుడే టిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కనబడతారు**

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయం వద్ద బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కర్ణాటక ఎమ్మెల్యే ఉదయ్ కుమార్ శెట్టి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బెజాడు బీరప్ప మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పరిశీలనకు వచ్చిన ఇన్చార్జిలకి స్వాగతం పలుకుతూ,జనగామ ప్రజలంతా ఒక్కటిగమనించాలి కేవలం ఎలక్షన్స్ వచ్చినప్పుడు మాత్రమే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు వస్తారు కానీ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రతిక్షణం మీ కష్టాలలో నిలబడి ఉండేది, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మాత్రమే మీరు చూశారు కరోనా కష్టకాలంలో మీ కష్టాలలో నిలబడ్డది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మాత్రమే. మండల ప్రజలారా గమనించండి మాయమాటలు చెప్పి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టవలసిన అవసరం జనగామ బచ్చన్నపేట ప్రజలకు ఉంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అవినీతి ప్రభుత్వం కర్ణాటకలో అవినీతి చేసింది తెలంగాణలో అవినీతి చేస్తుంది దేశం మొత్తం మీద కాంగ్రెస్ పార్టీ అవినీతి చేస్తుంది టిఆర్ఎస్ పార్టీ ఈరోజు జైల్ లలో ఉంది కాబట్టి ప్రజలందరూ నరేంద్ర మోడీ కి ఓటు వేసి గెలిపించాలని కోరుకుంటున్నానని అన్నారు.నేను పది రోజుల నుండి భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ పరిధిలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పనిచేస్తున్నాను. ఇక్కడి వాతావరణం చూస్తే చాలా సంతోషంగా ఉంది




విశ్వాసం ఉన్నది.బిజెపి నరేంద్ర మోడీ జి నేతృత్వంలో ఇక్కడి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ 2 లక్షల నుండి 3 లక్షల పై మెజార్టీతో గెలుస్తాడు అని,కర్ణాటకలో 28 సీట్లలో 23 నుండి 25 సీట్లు గెలుస్తాము మొత్తం దేశంలో మోడీజీ నేతృత్వంలో అత్యధిక సీట్లు గెలుస్తాము తెలంగాణలో 75% సీట్లు బిజెపి గెలుస్తుంది ధన్యవాదాలు అని మాట్లడినరు. ఈ కార్యక్రమంలో

జనగామ నియోజకవర్గ ఇన్చార్జి హరి గౌడ్ ,శ్యాంసుందర్ జిల్లా సీనియర్ నాయకులు మండలంలోని బిజెపి నాయకులు మొత్తం 20 మంది వరకు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరిన గిద్దేల రమేష్



**మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సాహస సర్పంచ్**

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

దళిత సామాజిక వర్గంలో యువతలో మంచి క్యాడర్ కలిగిన వ్యక్తి గిద్దల రమేష్ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ సాహస సర్పంచ్ , గిద్దెల రమేష్ నేడు సొంతగూటికి చేరుకున్నారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పడమటి కేశపురం గ్రామా మాజీ సర్పంచ్ గిద్దేల రమేష్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో వారి చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి , చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి తన వంతు కృషి చేస్తానని ,పార్టీ బలోపేతానికి ముందు ఉంటానని తెలియజేశారు.

# ముదిరాజ్ బిడ్డకే మన మద్దతూ

**చేవెళ్ల గడ్డమీద ఎగిరేది గులాబీ జెండానే**

**కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తాం**

**కుల్కచర్ల,చౌడాపూర్ ఉమ్మడి మండలల సభ లో జన గర్జన**

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి**

**ప్రజాగొంతుక,చౌడాపూర్:**

మంగళవారం రోజున జరిగిన కుల్కచర్ల,చౌడాపూర్ ఉమ్మడి మండలల కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం.తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలన ద్వారానే బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు,నిరుపేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలో ప్రజల వద్దకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేవలం కెసిఆర్ కే దక్కిందని అన్నారు.చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా బీసీ అభ్యర్థిని ఎంపిక చేసిన బిఆర్ఎస్ పార్టీకి,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కి బహుమతిగా చేవెళ్ల గడ్డపై బిఆర్ఎస్ జెండాను ఎగురవేదం,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం అని పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఒక సైనికులుగా పని చేసి పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల గడ్డమీద అధిక మెజారిటీతో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి ని గెలిపించి గులాబీ జెండాను మరొకసారి గులాబీ జెండాను ఎగుర వేద్దాం అని పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి బడుగు బలహీన ఆశాజ్యోతి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు.ఈ నెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ముదిరాజ్ ముద్దు బిడ్డ బీసీ అభ్యర్థి అయిన కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతు తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేయాలి అని అన్నారు.ప్రతి గ్రామం లో కెసిఆర్,బిఆర్ఎస్ ప్రభుత్వం లో చేసిన సంక్షేమ పథకాలను,అభివృద్ధిని ఓటర్లకు తెలియజేస్తూ బిఆర్ఎస్ ప్రచారాన్ని నిర్వహించాలని అన్నారు.కాసాని జ్ఞానేశ్వర్ ను ఎంపిగా గెలిపించుకోని పరిగి ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి దిశగా చేద్దామని పేర్కొన్నారు.




# పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు..



**- వైస్ ఎంపీపీ కంచర్ల పద్మ వీరారెడ్డి ఆధ్వర్యంలో నాయకన్ గూడెం, అజ్మీరా తండా, హర్మాన్ తండా, గోరీలపాడు నుంచి హస్తం గూటికి..**

కూసుమంచి మే 7

మండలంలోని నాయకన్ గూడెం నుంచి కంచర్ల వీరారెడ్డి ఆధ్వర్యంలో 100 కుటుంబాల వారు మంగళవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఇంకా అజ్మీర తండా, హర్మాన్ తండా, గోరిలపాడు నుంచి పలువురు హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. అన్ని వర్గాల వారికి లబ్ధి కలుగుతుందని చెప్పారు. పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటామని అభయమించారు. కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా శ్రమించి.. ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ లో చేరిన వారిలో..మాజీ సర్పంచ్ రాములు,మాజీ రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షుడు మండవ వీరా నాగుల్, , మాజీ వార్డు సభ్యులు దానబోయిన నాగేశ్వరరావు,దానబోయిన శీను, బుర్రి యలమంచి,ఎండి అక్బర్ షరీఫ్, సావిత్రమ్మ తదితరులు ఉన్నారు.కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**తనిఖీలలో 6 లక్షల 55,200/- రూపాయలు ....**

# 85 లీటర్ల మద్యం స్వాధీనం



ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితమూర్తి ఆదేశానుసారం వనపర్తి జిల్లా లో అన్ని పోలీస్ స్టేషన్లో వాహనాలు తనిఖీలు నిర్వహించగా వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 72 లీటర్ల మద్యం, 1,50,000/-, పెద్దమందడి పోలీస్ స్టేషన్ పరిధిలో 54,000/-, మదనాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 55,000/-, చిన్నంబాయి పోలీస్ స్టేషన్ పరిధిలో 1,80,000/-, ఘన పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1,13,700/-, వీపనగండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 1,02,500/- రూపాయలు , 7 లీటర్ల మద్యం మరియు కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో 7 లీటర్ల మద్యం, ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున సీజ్ చేయడం జరిగినది. ఈరోజు వనపర్తి జిల్లాలలో మొత్తం , 6,55,200 /- రూపాయలు మరియు వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 85 లీటర్ల మద్యం పట్టుకోవడం జరిగినది.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ.50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు ఆధారాలను చూపాలని తెలిపాడు.లేని యెడల నగదు, ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలను స్వేచ్ఛమరియునిష్పక్షపాతముగా నిర్వహించడమే లక్ష్యంగా వనపర్తి జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తున్నదనితెలియజేశారు.



# మూడో నెంబర్ "గుర్తుం"దా...!





**-సింగిల్ హ్యాండ్ కి ఓటు వేయండి**

**- ఆర్ఆర్ఆర్ ని గెలిపించండి**

**-సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్**

**-కమాన్ ఖమ్మం అంటూ వెంకీమామ సందడి...**

**-ర్యాలీలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి.**

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

: అమ్మా.... అక్క... బాబూ.. తాతా... చెల్లి.... తమ్ముడూ ఈవీఎంలో మూడో నెంబర్ "గుర్తుం"దా...! అదేనండి మన హస్తం గుర్తు. మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో మన ఆర్ఆర్ఆర్ కి ఓటు వేసి గెలిపించండి అంటూ సినీ హీరో దగ్గుబాటి వెంకటేష్ పేర్కొన్నారు. ఖమ్మంలోని మయూరి సెంటర్ నుంచి పాత బస్టాండ్, జెడ్పీసెంటర్, పాత కలెక్టరేట్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్ వరకు రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ రోడ్ షో నిర్వహించారు. మంత్రి పొంగులేటి, ఎంపీ రేణుకా చౌదరి, అభ్యర్థి ఆర్ఆర్ఆర్ పాల్గొన్న ఈ రోడ్ షోలో వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...! అక్కడ భద్రాచలంలో శ్రీ రాముడు... ఇక్కడ ఖమ్మంలో రఘురాముడు... అలాంటి రఘురాముడికి ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి. అందరికీ "గుర్తుం"ది...! కదా...మే 13..! ఆ రోజు ఈవీఎంలో మూడో నెంబర్ హస్తం గుర్తుకు వేయండి. ఓటు వేయడం మన బాధ్యత... మన హక్కు.... అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.లి

## ఎనీ టైం... ఎనీ సెంటర్ అంటూ వెంకీ మామ సందడి.

ఎనీ టైం ... ఎనీ సెంటర్... సింగిల్ హ్యాండ్ రఘురాముడు... ఖమ్మం... ఖమ్మం... ఖమ్మం.... కమాన్ అంటూ సినీ హీరో వెంకీ మామ నగరంలో సందడి చేశారు. మయూరి సెంటర్ నుంచి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు జరిగిన రోడ్ షో లో ఖమ్మం ప్రజానీకం వెంకటేష్ ను చూసేందుకు ఉత్సాహకత చూపారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన రోడ్ షో ఆద్యంతం ఖమ్మం ప్రజానీకాన్ని అలరించింది. అడుగడుగునా వెంకటేష్ కు నీరా'జనం' పలికారు. అభివాదం చేస్తూ... హస్తం గుర్తుకు ఓటు వేసి ఆర్ఆర్ఆర్ ను గెలిపించాలని కోరుతూ ముందుకు సాగారు.